విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

బుధవారం 11 సెప్టెంబరు 2024 | 8 పేజీలు

అన్నమయ్య సంకీర్తనలను పరిష్కరించడంలో గౌరి పెద్ది వారి కృషి మరువలేనిది

– స్విమ్స్ విసి డాక్టర్ ఆర్.వి. కుమార్

విశాలాంధ్ర-తిరుపతి : అన్నమాచార్య కళామందిరంలో ఘనంగా శ్రీమాన్ గౌరి పెద్ది రామసుబ్బశర్మ 102వ జయంతి శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల సంకీర్తనలను పరిష్కరించడంలో శ్రీమాన్ గౌరి పెద్ది రామసుబ్బశర్మ విశేష కృషి చేశారని స్విమ్స్ విసి డాక్టర్ ఆర్.వి.కుమార్ చెప్పారు. తిరు పతి లోని అన్నమాచార్య కళామందిరంలో మంగళవారం సాయంత్రం శ్రీ గౌరి పెద్ది రామసుబ్బశర్మ 102వ జయంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాహితీ సదస్సుకు అధ్యక్షత వహించిన డాక్టర్ ఆర్.వి కుమార్ మాట్లాడుతూ అద్భుతమైన సాహితీ సృజన చేసిన

2లో

విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు పోరాడి...

మోడీ మెడలు వంచుదాం

ప్రైవేటీకరణను ఆపుదాం: రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామానాయుడు

విశాలాంధ్ర-తిరుపతి : విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపండి- చంద్రబాబు చొరవ తీసుకోవాలి కార్మిక రైతు సంఘాల నాయకుల డిమాండ్ తిరుపతి అంబేద్కర్ విగ్రహం వద్ద రాస్తారోకో పెద్ద ఎత్తున స్తంభించిన ట్రాఫిక్ విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పట్ల అనుసరిస్తున్న వైఖరికి వ్యతిరేకంగా రాష్ట్రంలో కేంద్ర కార్మిక సంఘాలు రైతు సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ రాస్తారోకో కార్యక్రమానికి ఏఐటియుసి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎన్ .చంద్రశేఖర్ రెడ్డి కే రాధాకృష్ణ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి. రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామానాయుడు ,సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి, సిపిఎం జిల్లా కార్యదర్శి వి నాగరాజు ముఖ్యఅతిథిగా ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి ఎన్ డి రవి.

2లో

అర్జీదారుల సమస్యలను త్వరగా పరిష్కరించాలి: కలెక్టర్

విశాలాంధ్ర –చిత్తూరు : అర్జీదారుల సమస్య లను తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధికారులను ఆదేశించారు.మంగళవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో భాగంగా జిల్లా సచివాలయంలోని నూతన గ్రీవెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్,డిఆర్ఓ బి.పుల్లయ్య ,డ్వామా పీడీ ఎన్. రాజశేఖర్,డిప్యూటీ కలెక్టర్ భవాని,డి ఆర్ డిఏపిడి తులసి లతో ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి అందే ప్రతి అర్జీని త్వరితగతిన పరిష్కరి ంచాలని, అర్జీల పరిష్కారంలో క్షేత్ర స్థాయిలో అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్థవంత మైన సమాధానాలు ఇవ్వాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీల పరిష్కార ప్రగతిని ప్రతివారం సమీక్షించడం జరుగుతుందని, అర్జీలు రీ ఓపెన్ అయినట్లైతే వాటికి గల కారణాలను వివరించాల్సి ఉంటుందన్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు సమస్యలను జిల్లా కలెక్టర్, డిప్యూటీ కలెక్ట ర్, డిఆర్ఓ, డ్వామా పీడీ, డి ఆర్ డిఏపి డిలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్ర మంలో జిల్లా కలెక్టర్ గారికి రూ.74,657ల చెక్కును వరద బాధితుల సహాయార్థం, బోర్డ్ ఆఫ్ యాన్ సెస్ట్రాల్ అండ్ ఆల్టర్నేటివ్ మెడికల్ సైన్సెస్ (బాస్) దాతల ఆధ్వర్యంలో రవి, అంజాద్, కిషోర్, భాస్కర్ లు చెక్కును అందజేశారు.

తాళం తెరిచేదెప్పుడో..?

- ఫారెస్ట్ కార్యాలయానికి తెరవని తలుపులు
- సీజన్‌లోనేనా...ఇప్పుడు ఉన్న వన్యప్రాణుల గతి ఎంటి?
- నేలపట్టు వన్యప్రాణి అధికారులు జాడ ఎక్కడ ?

విశాలాంధ్ర-దొరవారిసత్రం:

విదేశీ విహంగాల వలస కేంద్రంలోని వన్యప్రాణి అధికారులు జాడ కరువైంది. వందలాది హెక్టార్‌లలో ఉన్న అటవీ ప్రాంతం దాని చుట్టూ ఏర్పాటు చేసిన కంచెలు అందులో ఉన్న మూగ జీవులు, విదేశీ, స్వదేశీ విహం గాలను కాపలాగా ఉండవలసిన అధికారులే కనుమరు గయ్యారు. అక్టోబరు నుండి ఏప్రిల్ వరకు ఉండే విదేశీ విహంగాలు ఉంటే తప్పా మిగతా సమయంలో పర్యవేక్షణ అధికారులు పక్షుల కేంద్రం వైపు కన్నెత్తి చూడడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.

2

వెంకటగిరి శ్రీ శ్రీ శ్రీ పోలేరమ్మ తల్లి

జాతర ఏర్పాట్లపై సమీక్ష

విశాలాంధ్ర - వెంకటగిరి: ఈనెల 11వ తేదీ నుండి 26వ తేదీ వరకు జరుగునున్న శ్రీ పోలేరమ్మ తల్లి జాతరకు పటిష్టమైన పోలీసు బందోబస్తు. సులభంగా భక్తులు అమ్మవారిని దర్శించుకునే విధంగా పటిష్టమైన బ్యారికెట్లతో క్యూలైన్లు ఏర్పాటు.

2

మోడీ మెడలు వంచుదాం

(మొదటి పేజీ తరువాయి) సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి కె వేణుగోపాల్ అధ్యక్షత వహించడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కుని ఎన్నో త్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కును కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం శరవేగంగా ప్రైవేటీకరణకు అడుగులు వేస్తోందని విశాఖ ఉక్కును ఆదానికి అప్పజెప్పడం కోసం పథకం ప్రకారం ప్రైవేటీకరణ చేయడానికి సిద్ధపడుతున్నారని దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గం పెద్ద ఎత్తున పోరాడుతోందని దానికి రైతాంగం మద్దతును అందిస్తోందని ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకం విశాఖ ఉక్కు ను కాపాడుకోవడం కోసం పోరాటాలకు సన్నద్ధం కావాలి అని వారు అన్నారు.విశాఖ ఉక్కు 75 లక్షల సామర్థ్యం గల ఫ్యాక్టరీ గత ఏడాది 45 లక్షలు సామర్థ్యం చేసే విధంగా నరేంద్ర మోడీ గనులను కేటాయించకుండా నష్టాలపాలు చేస్తున్నారని దేశంలోనే విశాఖ స్టీల్ చాల నాణ్యమైందని అలాంటి స్టీల్ ఫ్యాక్టరీని నష్టాలపాలు చేయడం కోసం కేంద్రంలో నరేంద్ర మోడీ పథకం ప్రకారం నష్టాలు పాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు .బిఎస్ఎన్ఎల్ సహా విశాఖ ఉక్కు కార్మికులను తొలగించడం కోసం వి ఆర్ ఎస్ కు 1210 కోట్లు కేటాయించడమే దీనికి నిదర్శనమని దేశంలో నరేంద్ర మోడీ మూడవ దప్ప అధికారంలోకి వచ్చిన తర్వాత స్టీల్ కేంద్రమంత్రి కుమారస్వామి సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మలు విశాఖ స్టీల్ ప్లాంట్ ను సందర్శించి మోడీ గారిని ఒప్పించి 45 రోజుల్లో పూర్తి సామర్థ్యంతో నడిచేలా ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారని ఆ హామీ ఇచ్చి రెండు నెలలు పూర్తి కావస్తున్న ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని మరల ఆ ఊసునే ప్రభుత్వం ఎత్తలేదని చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సైతం విశాఖ ఉక్కు ను కాపాడుకోవడం కోసం కనీసం నామమాత్రమైన చర్యలు కూడా చేపట్టకపోవడం చాలా సిగ్గుచేటు అని వారు అన్నారు.సొంత గనులు కేటాయించి వర్కింగ్ క్యాపిటల్ బ్యాంకులకు హామీ ఇవ్వడానికి ఎన్ ఎమ్ డీ సి ఇనుప ఖనిజాన్ని అప్పుగా ఇవ్వడానికి ఎటువంటి చర్యలు చేపట్టేకపోవడం చూస్తుంటే విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ప్రధమ ధ్యేయంగా కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రయత్నిస్తోందని దానిని అడ్డుకునేందుకు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టలేదని అందుకోసం రానున్న కాలంలో పెద్ద ఎత్తున పోరాటాలకు ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకం సిద్ధం కావాలని అందులో భాగంగానే ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా రాస్తారోకోలకు కేంద్ర కార్మిక సంఘాలు రైతు సంఘాలు పిలుపునిచ్చాయని ఇందులో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అందరి తరపున ధన్యవాదాలు తెలియజేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు విశ్వనాథం కే వై రాజా సిహెచ్ శివకుమార్ శ్రీరాములు ఎన్ శివ. శ్రీనివాసులు బాబు నాగరాజు ఏపీ బాల సురేష్ వి రమేష్ నదియా మంజుల ప్రమీల సిఐటియు నాయకులు సుబ్రహ్మణ్యం లక్ష్మి జయ చంద్ర భాస్కర్ బుజ్జి మాధవ్ వాసు పార్థసారథి ఈ ఎస్ కుమార్ మల్లికార్జున రావు సుందరం గురవయ్య ప్రసాద్ రాము జ్యోతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తాళం తెరిచేదెప్పుడో..?

(మొదటి పేజీ తరువాయి) తిరుపతి జిల్లా దొరవారి సత్రం మండల పరిధిలోని నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రంలో ఉన్న ఫారెస్ట్ రేంజర్ కార్యాలయానికి తాళం వేసి మూతప డింది. నేలపట్టు పక్షుల కేంద్రా నికి 420.92 హెక్టార్లు ఫారెస్ట్ భూమి విస్తీర్ణంలో ఉంది. ఇందులో వందలాది జింకలు, వివిధ రకాలు వన్యప్రాణులు ఉన్నాయి. అన్నింటికి మించి వివిధ దేశాలు నుండి విడిది చేయడానికి లక్షాలాది విదేశీ విహంగాలు ఈ కేంద్రానికి వస్తాయి. ఈ వన్యప్రాణులను వీక్షించేందుకు వేలాది పక్షి ప్రేమికులు ఈ కేంద్రానికి వచ్చి వీక్షిస్తారు.ఈ వన్యప్రాణుల స్థిగతులను ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షించాలి. కాని నేలపట్టు పక్షుల కేంద్రంలో మాత్రం సీజన్ ప్రారంభం కాలేదు అంటు అధికారులు కేంద్రానికి రావడం మానేశారు. వాస్తవానికి ఇక్కడే గాయపడిన పదుల సంఖ్యలో జింకలు, స్వదేశీ విహంగాలు ఇక్కడే ఉంటాయి.

పక్షులు రాక ముందు పనులు చేయాలి: ఈ నేలపట్టు వన్య సంరక్షణ కేంద్రంలో సీజన్ ప్రారంభం కాకముందే కేంద్రంలో మరమతులకు గురైనా పనులు చేయాలి. అదే విధంగా చెరువులో ఉన్న పాచి, వివిధ పిచ్చి పిచ్చి మొక్కలను కూడా తొలిగించి పక్షులకు ఎలాంటి అటంకం కలగకుండా అధికారులు చర్యలు చేపట్టాలి. కాని ఈ పక్షుల కేంద్రంలో అధికారులు సీజన్ ప్రారంభం అవుతున్నా అధికారులు మాత్రం చూసి చూడన్నట్లు వ్యహరిస్తురని పక్షి ప్రేమికులు వాపోతున్నారు.

ఉండాలసిన సిబ్బంది ఎక్కడ...: ఈ నేలపట్టు పక్షుల కేంద్రానికి ఫారెస్ట్ బీట్ ఆఫీసరు 10 మంది ఉండాలి.అదే విధంగా ఎబివోలు ముగ్గురు, సెక్షన్ ఆఫీసర్ ఒకరు, రేంజర్ ఆఫీసర్ ఒకరు ఉండాలి. కాని సెక్షన్ ఆఫీసర్, ఇద్దరు ఎబివోలు తప్పా మిగితా సిబ్బంది పోస్టులు కాళీగా ఉండడంతో ఉన్న సిబ్బంది కూడా చేతులు ఎత్తేశారు. దీనికి తోడు ఈ వన్యప్రాణ అధికారులు ఈ పక్షుల కేంద్రానికి సమీపంలోనే నివాసం ఉండాలి. కాని ఉన్న అధికారులు నెల్లూరు, తిరుపతి, తదితర పట్టణాలను నుండి నిత్యం రాకపోకలను సాగిస్తున్నరని పలువురు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా సంబందిత అధికారులు పట్టించుకోవాలని పలువురు కోరుతున్నారు.

వినాయక చవితి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

ఆలయాల అభివృద్ధి పై దృష్టి సారించండి

విశాలాంధ్ర - పలమనేరు : పలమనేరు పట్టణంలో జరుగుతున్న వినాయక చవితి వేడుకలలో మంగళవారం పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డి పాల్గొన్నారు. స్థానిక శ్రీనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఆయన్ను సన్మానించి తీర్థప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో పలమనేర్ పట్టణ మరియు గంగవరం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

జాతర ఏర్పాట్లపై సమీక్ష

(మొదటి పేజీ తరువాయి) అమ్మవారి ఆలయం నుండి పట్టణంలో ముఖ్యమైన ప్రాంతాలలో సీసీ కెమెరాలు అమర్చుతున్నాం. వెంకటగిరి పోలీస్ స్టేషన్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఎలాంటి ఘటనలు జరగకుండా నిరంతర పర్యవేక్షణ జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు వెంకటగిరి శ్రీ శ్రీ శ్రీ పోలేరమ్మ తల్లి జాతర ఏర్పాట్లపై ఈరోజు స్థానిక జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా ఎస్పీ జిల్లా కలెక్టర్,వారు ఇతర శాఖల అధికారులతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు మాట్లాడుతూ అమ్మ వారి జాతరను పురస్కరించుకొని అశేష భక్తజనం అమ్మవారి దర్శనార్థం వచ్చే అవకాశం ఉంది. తదనగుణంగా పోలీసులతో అసాధారణ భద్రత ఏర్పాట్లు చేస్తాము. పటిష్టమైన బారికెట్లతో క్యూలైన్లను ఏర్పాటు చేసి, ఆలయ పరిసరాల నుండి వెంకటగిరి పట్టణం లోని ముఖ్యమైన ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి స్థానిక పోలీస్ స్టేషన్లో తాత్కాలిక కంట్రోల్ రూమ్‌తో అనుసంధానించి నిరంతరం పర్యవేక్షణ చేస్తామన్నారు. తోపులాటలు వంటి ఎలాంటి ఘటనలు జరగకుండా క్రౌడ్ కంట్రోల్ చర్యలను పకడ్బందీగా అమలు చేస్తామన్నారు. పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, ట్రాఫిక్ డైవర్షన్ తదితర వివరాలను తెలియజేస్తూ పట్టణం చుట్టూ సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా ఎస్పీ కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకటరావు పరిపాలన, రవి మనోహరాచారి శాంతి భద్రతలు, గూడూరు డిఎస్పి మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

గౌరి పెద్ది వారి కృషి మరువలేనిది

(మొదటి పేజీ తరువాయి) ప్రముఖులలో గౌరి పెద్ది ఒకరని అన్నారు. గౌరి పెద్దివారి సాహితీ వైభవం, నవ చండి సంప్రదాయం - వైదికత గురించి తెలిపారు. శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల సంకీర్తనలు 27 సంపుటలు పరిష్కరించడంలో గౌరి పెద్ది వారు విశేష కృషి చేశారన్నారు. వైద్యానికి, ఉపాసనకు గల సంబంధాన్ని వివరించారు.ఎస్వీయు విశ్రాంత ఆచార్యులు డాక్టర్ సర్వోత్తమరావు మాట్లాడుతూ, శ్రీమాన్ గౌరి పెద్ది రామసుబ్బశర్మ శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల సంకీర్తనలను పరిష్కరించడంలో విశేష కృషి చేశారన్నారు. నేటి తరం వారు తమ కంటే ముందున్న గొప్ప తరాన్ని గురించి తెలుసుకోవాల న్నారుద్రోణాచలంకు చెందిన ప్రముఖ శతవధాని అవధాని సరస్వతి డాక్టర్ గండ్లూరి దత్తాత్రేయ శర్మ "శ్రీ తాళ్లపాక వారి కీర్తనల పరిష్కరణలో గౌరిపెద్ది వారి కృషి " అనే అంశంపై ఉపన్యసిస్తూ, రత్నంను గుర్తించాలంటే రత్నంను పరీక్షించడం తెలిసిన వాడై ఉండాలన్నారు. అదేవిధంగా శ్రీవారికి పరమ భక్తుడైన అన్నమాచార్యులవారు గానం చేసిన పద కవితలను విశ్లేషించి, శ్రీవారి భక్తుడైన గౌరిపెద్ది రామసుబ్బశర్మ పరిష్కరిం చారన్నారు. అన్నమాచార్యులవారు గానం చేసిన సంకీర్తనలను గౌరిపెద్ది వారు స్పష్టంగా తెలియజేశారని వివరించారు. హైదరాబాద్ కు చెందిన అభినయ కూచిపూడి కళాక్షేత్రం వ్యవస్థాపకులు శ్రీమతి పవని శ్రీలత అన్నమయ్య సంకీర్తనలు - నాట్య శాస్త్ర సమన్వయం అనే అంశంపై మాట్లాడుతూ, సంగీత సాహిత్యాల ప్రాముఖ్యతను నాట్య శాస్త్రం తెలుపుతుందన్నారు. బ్రహ్మ సాహిత్యాన్ని రుగ్వేదం నుండి, సంగీతాని సామవేదం నుండి స్వీకరించారని తెలియజేశారు. అన్నమయ్య సంగీత సాహిత్యం తెలిసిన వాగ్గేయకారుడన్నారు. ఆయన సంకీర్తనలలో అలంకారాలు, భావాలు, రసాలు కలిసి ఉంటాయన్నారు. భారత, భాగవత, పురాణ ఇతిహాసాలను అపూర్వ సాహిత్యంతో అందించిన సంకీర్తనలను గౌరపెద్ది రామసుబ్బశర్మ మనకు అందించారని వివరించారు.అన్నమాచార్య ప్రాజెక్ట్ సంచాలకులు విభీషణ శర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గౌరి పెద్ది శంకర భగవాన్, ఉప సంపాదకులు డా౹౹ నరసింహాచార్యులు, ప్రోగ్రాం అసిస్టెంట్ కోకిల, ఇతర అధికారులు, పురప్రజలు పాల్గొన్నారు.కార్యక్రమం టీటీడీ ఆస్థాన విద్వాంసులు డాక్టర్ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ సంకీర్తనతో ప్రారంభమయ్యింది.

వరద బాధితులను ఆదుకోండి

విశాలాంధ్ర - గూడూరు : విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు ఇంకా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి మన వంతుగా సహాయం అందించేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని గూడూరు సాయి సత్సంగ నిలయం నిర్వాహకులు కోటా సునీల్ కుమార్ పిలుపునిచ్చారు. విజయవాడ వరద బాధితుల సహాయార్థం గూడూరు పట్టణంలో సాయి సత్సంగ నిలయం చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. గూడూరు పట్టణంలో అనేక దుకాణాల వద్దకు వెళ్లి వారి వంతుగా సహాయం అందించాలని కోరారు. వ్యాపారస్తులు ప్రజలు నిత్యవసర సరుకులు , ఆర్థిక సహాయం అందించారు. ఈ సంద ర్భంగా కోటా సునీల్ కుమార్ మాట్లా డుతూ విజయవాడలో వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు దీన స్థితిలో ఉన్నారని ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన అనే చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మన వంతు కూడా సహాయం అందించాలని ఉద్దే శంతో విరాళాలు సేకరిస్తున్నామని తెలిపారు. దీనిలో వచ్చిన టువంటి సరుకులు ఆర్థిక సహాయాన్ని విజయ వాడకు వెళ్లి అవస´రమైన వారికి అందించడం జరుగుతుందని వెల్లడించారు .ఈ కార్యక్రమంలో సోమిశెట్టి చెంచురామయ్య ,గుబ్బా చంద్రశేఖర్ ,శ్రీధర్ ,కిషోర్ రెడ్డి,జయ, వంశీ తదితరులు పాల్గొన్నారు .

పూర్వ విద్యార్థుల కలయిక

విశాలాంధ్ర - గూడూరు : ఒకేచోట కలిసి చదువుకున్న విద్యార్థులందరూ ఎన్నో ఏళ్ళ తరువాత అదేచోట కలిశారు. గూడూరు పట్టణంలోని చర్చివీధిలో ఏర్పాటై ఉన్న జీ.ఎం.యు.పి పాఠశాలలో 1986-87లో ఏడో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు కలిశారు.. ఎవరెవరు ఎక్కడ ఉన్నారో..వారి స్దితిగతులు, ఉద్యోగాలు,వ్యాపారాలు వంటి వాటిని స్నేహితులు అడిగి తెలుసుకున్నారు.కుటుంబ నేపద్యా లూ తెలుసుకుని ఉల్లాసంగా గడిపారు.దూర ప్రాంతాల్లో ఉన్న వారు కూడా పాఠశాలకు చేరుకుని గత జ్ఞాపకాలు నెమరేసుకు న్నారు.ఉపాధ్యాయులతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పూర్వ విద్యార్దులందరూ కలిసి... విద్యార్థులకు విద్యాసామగ్రి,భోజన ప్లేట్లు, అవసరమైన కుర్చీలు తమ వంతుగా అందచేశారు. అప్పటి ప్రధానోపాధ్యాయిని మేరీ శ్యామ సుందరి,ప్రస్తుత ప్రధానోపా ధ్యాయులు రామచంద్రా రెడ్డి లను వారు ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్దులు, ఉపాధ్యాయులు,విద్యార్దులు పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : లక్ష్మీ గణపతి యువజన సంఘం వారి ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలు పట్టణంలోని ప్రాజెక్టు వీధి నందు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా నాలుగో రోజు మంగళవారం మధ్యాహ్నం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా గురువారం మధ్యాహ్నం మూడు గంటలకు లక్ష్మీ గణపతి యువజన సంఘం వారిచే మహిళలు స్వామివారి దగ్గరముగ్గులు పోటీ జరుగుతున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో పాల్గొన్న మహిళలకు మొదటి బహుమతి, రెండో బహుమతి, మూడో బహుమతి ఉంటాయని నిర్వాహకలు తెలిపారు. తొమ్మిదో రోజు ,స్వామివారు లడ్డు వేలం పాట, స్వామి వారు ఊరేగింపు, ప్రాజెక్టు వీధి నుండి బయలుదేరి నాలుగు మాడ వీధిలో తిరిగి తెలుగు గంగ కాలవలో నిమజ్జనం జరుగుతుందని, సదర్ కార్యక్రమంలో భక్తులెల్లరు పాల్గొని స్వామి వారి కృపాకటాక్షాలు పొందాలని నిర్వాహకులు కోరారు.

CHANGE OF NAME

I,**PRATYUSHA** (Old name) D/o P.Umakantha Reddy,residing at D.No.1-46, Maddinayanipalli Village,PakalaMandal,Tirupathi Dist.A.P. 517112 have changed my name to **NACHUKURU PRATHYUSHA W/o Nachukuru Muneeswara Reddy (new name)** hereafter my name is known as Nachukuru Prathyusha W/o Nachukuru Muneeswara Reddy.

విశాఖ ఉక్కును ప్రైవేట్ పరం చేయొద్దు: ఏఐటియుసి

విశాలాంధ్ర- వరదయ్య పాళెం: విశాఖపట్నం ఉక్కు పరిశ్రమను ప్రైవేటు పరం చేయొద్దని ఏఐటీయూసీ మరియు ప్రజా సంఘాలు సెప్టెంబర్ 10వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా రాస్తారోకోలు నిర్వహించాలని పిలుపునివ్వడం జరిగింది అందులో భాగంగా తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాలెం మండల కేంద్రంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఆ సందర్భంగా ఏఐటియుసి సత్యవేడు నియోజకవర్గం గౌరవ అధ్యక్షులు అంబాకం చిన్ని రాజ్ మాట్లాడుతూ విశాఖపట్నం ఉక్కు పరిశ్రమ 32 మంది ఆంధ్రుల ప్రాణాల బలిదానంతో సాధించుకున్న పరిశ్రమని. ఆనాడు ఆంధ్ర రాష్ట్ర శాసనసభలో ఢిల్లీ పార్లమెంట్లో ఉన్న కమ్యూనిస్టు ప్రజాప్రతినిధులు ఎంపీలు ఎమ్మెల్యేలు ఉమ్మడిగా తమ పదవులకు రాజీనామాలు చేశారని చిన్ని రాజ్ గుర్తు చేశారు విశాఖ ఉక్కు పరిశ్రమ 20వేల ఎకరాలలో విస్తరించి సంవత్సరానికి 73 లక్షల దేశంలోనే నాణ్యత గల ఉకుక్ తయారు చేయగలిగినటువంటి. వేలాదిమంది కార్మికులు ఉద్యోగస్తులకు ఉపాధి కల్పిస్తున్న పరిశ్రమని రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్ర రాష్ట్రానికి తల మానికంగా ఉన్న పెద్ద పరిశ్రమని. విశాఖ ఉక్కు ఆంధ్రులఅకు అనే నినాదం చరిత్ర కలిగిందని. ఇలాంటి పరిశ్రమను ప్రైవేట్ పరం చేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర పంనుతుందని రాష్ట్రంలో ఉన్న గత ప్రభుత్వం ఇప్పుడున్న ప్రభుత్వం విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటుపరం కాకుండా ఉండడానికి కేంద్ర ప్రభుత్వంపై ఎలాంటి చర్యలకు పూనుకోవడం లేదని ద్వంద వైఖరి అవలంబిస్తున్నాయని ఇది రాష్ట్ర ప్రజలకు రాష్ట్రంలో నిరుద్యోగులకు తీవ్రమైన నష్టం కలిగిస్తుందని ఆయన అన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమకు కేంద్ర ప్రభుత్వం సొంతంగా గనులు ఏర్పాటు చేయకపోగా పక్కనే ఉన్న గంగవరం పోర్టు నుంచి కో కింగ్ కోల్ ను రానివ్వడం లేదు అందువల్ల గత సంవత్సరం రోజుకు 10 కోట్లు నష్టం వస్తా ఉంటే ఈ సంవత్సరం రోజుకు 15 కోట్లు నష్టం వస్తా ఉందని ఉత్పత్తి సామర్థ్యం కూడా గతంలో 73 లక్షల టన్నులు ఉంటే ఇప్పుడు 45 లక్షల టన్నులకు దిగజార్చారని ఈ విధంగా నష్టాల ఊబిలోకి నెట్టి ప్రైవేటు పరం చేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కుట్రబన్నుతున్నాయని పై చర్యలు విరమించుకొని పరిశ్రమను కాపాడాలని చిన్ని రాజ్ డిమాండ్ చేశారు సిపిఐ మండల కార్యదర్శి ఖాతారి తరుణ్ కుమార్. మాట్లాడుతూ కేంద్ర ఉక్కు గనుల మంత్రి కుమారస్వామి సహాయం మంత్రి శ్రీనివాస్ వర్మ ఇటీవల ఉక్కు పరిశ్రమకు వచ్చినప్పుడు ప్రైవేట్ పరం కానీ మని ఇచ్చినటువంటి హామీని లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఆయన హెచ్చరిక చేశారు సత్తి వేదు నియోజకవర్గ ఏఐటియుసి యువనాయకులు నాగార్జున చంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎన్నికల సమయంలో విశాఖ ఉక్కును ప్రైవేటు పరం కానీ మని హామీ ఇచ్చారు అని ఆ మాటను కాపా డుకోవాలని లేకుంటే చరిత్ర హీనులవుతారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో డి సిద్దులయ్య బి చంద్రశేఖర్ పి బాల గురునాథం ఎన్ కృష్ణమూర్తి ఆటో యూనియన్ నాయకులు జయరామయ్య. ముని రాజా వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు

- విశాఖ ఉక్కును ప్రైవేట్ పరం చేయడం తగదు
- ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షులు ఎంబేటి చంద్రయ్య

విశాలాంధ్ర - గూడూరు : ఎంతో మంది ప్రాణం ఫలితంగా వచ్చినటువంటి విశాఖ ఉక్కును కేంద్ర ప్రభుత్వం ప్రైవేటు పరం చేయాలని చూస్తుందని ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని గూడూరు ఏఐటీయూసీ నాయకులు చంద్రయ్య డిమాండ్‌చేశారు. గూడూరు పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్ వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు . ఈ సందర్భంగా ఏ. ఐ.టి.యు.సి నియోజకవర్గ అధ్యక్షులు ఎంబేటి చంద్రయ్య మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదంతో ఎంతో మంది ప్రాణత్యాగ ఫలితంగా ఉక్కు కర్మాగారం ఏర్పడిందని నష్టాలు వస్తున్నాయని చూపించి దీన్ని ప్రైవేట్ పరం చేయాలని చూస్తున్నారని తెలిపారు. ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని లేని ఎడల రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. అనంతరం ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి నారాయణ మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలు వలన విశాఖ ఉక్కును ప్రైవేట్ పరం చేయాలని చూస్తున్నారన్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలు ను నిర్వీర్యం చేస్తూ , కార్పొరేట్ లకు కొమ్ము కాస్తుంది అన్నారు. విశాఖ ఉక్కును కాపాడు కోవాల్సిన బాధ్యత అందరి పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సి.పి. ఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభా కర్ ,నియోజక వర్గ కార్యదర్శి శశి, పట్టణ కార్యదర్శి కాలేషా, ఏ.ఐ.టి. యు.సి నియోజ కవర్గ అధ్యక్ష, కార్యదర్శులు ఎంబేటి చంద్రయ్య, నారాయణ పాల్గొన్నారు .

చాకలి ఐలమ్మకి ఘన నివాళి

విశాలాంధ్ర - గూడూరు : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం లో తొలి మహిళ ఉద్యమ నేతగా గుర్తింపు పొందిన చా కలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా గూడూరు పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో సిపిఐ నాయకులు ఐలమ్మ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ , నియోజక వర్గ కార్యదర్శి శశి లు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో అలు పెరగని పోరు చేసిన వీర వనిత అని కొనియాడారు. భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన సాయుధ పోరా టంలో దొరలు , రజకార్ల దుర గతాన్ని ఎదిరించిన వీర వనిత ఐలమ్మ అన్నారు. ఆమె పోరాటాలను. యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కొంగు నడుము చుట్టి, కొడవలి చేపట్టి నైజం సర్కారు తో పాటు విసు న్నూరు దొరల ఆగడాలను ఎదిరించిన వీర నారి చాకలి ఐలమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కాలే షా, ఏ. ఐటియుసి అధ్యక్ష, కార్యదర్శులు ఎంబేటి చంద్రయ్య, నారాయణ , తదితరులు పాల్గొన్నారు.

కట్టపుట్టాలమ్మ జాతర

విశాలాంధ్ర - రేణిగుంట: రేణిగుంట మండలం కరకంబాడిలో వెలసిన శ్రీ కట్ట పుట్టాలమ్మ దేవాలయంలో రెండు రోజులపాటు నిర్వహించే జాతర మహోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. మంగళవారం తెల్లవారుజామున అమ్మవారిని అలంకరించి విశేష అభిషేకాలు నిర్వహించారు. వంశపారంపర్య ధర్మకర్త కూరకాలవ వాసు తొలి హారతి ఇచ్చి జాతరను ప్రారంభించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పొంగళ్ళను నైవేద్యంగా పెట్టి అమ్మవారిని దర్శించు కున్నారు. జాతర సందర్భంగా తిరుచానూరు సర్పంచ్ రామ చం ద్రారెడ్డి ఆధ్వర్యంలో ఆలయంలో పూల అలంకరణ చేశారు.బొజ్జల బృందమ్మ అమ్మ వారికి సారెను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం ఆలయ అర్చకు లు, కమిటీ సభ్యులు బృందమ్మకు తీర్థప్రసాదాలను అందించి ఆలయ మర్యాదలతో సత్కరించారు.

క్యాన్సర్‌పై అవగాహన, స్క్రీనింగ్ పరీక్షలు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రాష్ట్రీయ సేవా సమితి (రాస్) మహిళా పొదుపు సంఘాల సౌకర్యార్థం టాటా ట్రస్ట్ వారి సహకారంతో తిరుపతి రూరల్ మండలం సి. మల్లవరం సచివాలయం ప్రాంగణంలో మంగళవారం క్యాన్సర్ పై అవగాహన,స్క్రీనింగ్ పరీక్షలను సర్పంచ్ మొక్కల భారతి,ఉపసర్పంచ్ షహనాజ్, ప్రాజెక్టు డైరెక్టర్ వి.నాగరాజు ప్రారంభించారు.రాస్ మహిళా పొదుపు సంఘాల ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.నాగరాజు మాట్లాడుతూ మహిళలు బరువు తగ్గడం,జ్వరం వస్తుండడం,దగ్గు వస్తుండడం,నిరంతరం తలనొప్పి,మూత్రనాళంలో రక్తం రావడం,నీరసంగా ఉండడం వంటి కారణాలు వస్తున్నప్పుడు డాక్టర్ ని సంప్రదించి వారి సలహాలు సూచనలు మేరకు మందులు వాడాలన్నారు.ఇటువంటి వైద్య క్యాంపుల ద్వారా మహిళలు ముందుకు వచ్చి అధైర్య పడకుండా అవగాహన పెంచుకొని నిర్ధారణ పరీక్షలు చేసుకోవాలని తెలిపారు. సి.మల్లవరం సర్పంచ్ మొక్కల భారతి మాట్లాడుతూ రాస్ సంస్థ మహిళల కోసం మా గ్రామానికి వైద్య బృందాన్ని తీసుకు వచ్చి మహిళలందరికీ క్యాన్సర్ పై స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. అనంతరం వైద్యులు వెంకయ్య బాబు మాట్లాడుతూ క్యాన్సర్ ను ముందస్తుగా గుర్తించి వైద్య సేవలు పొందితే సంపూర్ణ ఆరోగ్య వంతులుగా ఉండవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎస్. షహనాజ్,రాస్ సిబ్బంది నాగేశ్వరరావు, నాగ రాజు ,నీలమ్మ,సులోచనమ్మ, షాహిన ,150 మంది మహిళలు పాల్గొన్నారు.

12న గ్రేడ్-2,వి ఆర్ఓల బదిలీల కౌన్సిలింగ్

విశాలాంధ్ర -చిత్తూరు : జిల్లాలోని గ్రేడ్ -2,వి ఆర్ఓలకు ఈనెల 12న బదిలీల కు సంబంధించి కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు చిత్తూరు జిల్లా లోని గ్రేడ్- 2,వి ఆర్ ఓ ల బదిలీలకు సంబంధించి ఈ నెల 12 న ఉదయం 10.30 గంటలకు చిత్తూరు జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం హాల్ నందు గ్రేడ్ 2,విఆర్ఓ లకు బదిలీలకు సంబంధించి కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

కుటుంబాలకు ఆర్థిక భరోసా - చేతివృత్తుల శిక్షణ

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : రాష్ట్రీయ సేవా సమితి (రాస్) జన్ శిక్షణ్ సంస్థాన్ ఆధ్వర్యంలో తిరుపతి అర్బన్ పరిధిలోని కొర్లగుంట రాస్ క్లస్టర్ ఆఫీస్ నందు 4 నెలల ఉచిత టైలరింగ్ శిక్షణను రాస్ పొదుపు సంఘాల సంచాలకులు వి. నాగరరాజు మంగ ళవారం ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలు చేతి వృత్తుల్లో శిక్షణ తీసుకుని కుటుం బాలకు ఆర్థిక రక్షణ కవచంలా ఉండాలని తెలిపారు.చేతి వృత్తులు నేర్చుకుని బ్యాంకు ద్వారా రుణాలను పొంది తద్వారా చిన్న చిన్న యూని ట్లు స్థాపించే స్థాయిలో ఉండాలని తెలిపారు. పొదుపు అప్పులకే పరిమితం కాకుండా పిల్లలను బాగా చదివించి నైతిక విలువలు, సంస్కృతి,సాంప్ర దాయాలపై అవగా హన కల్పించాలని మహిళలను కోరారు.రాస్ జన్ శిక్షణ్ సంస్థాన్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు చేతి వృతులు నేర్చుకుని,పొదుపు సంఘాలలో చేరి ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు.ముడి సరుకులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది నాగేశ్వరరావు, రామాం జులు, ధర్మారెడ్డి, నాగవేణి,50 మంది మహిళలు పాల్గొన్నారు.

వరద బాధితులకు అండగా ఎమ్మెల్యే పాశిం

విశాలాంధ్ర - గూడూరు : విజయవాడ వరద బాధితు సహాయక చర్యలలో భాగంగా విజయవాడ హౌసింగ్ బోర్డు కాలనీ నందు తన సొంత నిధులు 5 లక్షల రూపాయలతో బాధితులకు గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ సంధ్యా రాణి దంపతులు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్, సంధ్యారాణి లు మాట్లాడుతూ వరదల వలన ఇక్కడ ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు.ఇక్కడి పరిస్థితులు చాలా దారుణంగా ఉన్నాయనీ ఇక్కడ ఇళ్లలోకి నీరు వచ్చేసి తినడానికి తిండి లేక ఉండటానికి సరిగా వసతులు లేవు అన్నారు .సమర్థవంత మైన ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు రాత్రింబవళ్ళు అందరిని అప్రమత్తం చేసుకుంటూ ప్రజల కష్టాలను తెలుసుకుంటూ వారికి కావలసిన సదుపాయలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఉన్న అందరి ఎమ్మెల్యే లను వరద ప్రాంతాలలో పర్యటించి వారికి అండగ నిలబడమని ఆదేశించారన్నారు. సహాయక చర్యలలో భాగంగా ఇక్కడున్న వారికి సరుకులు, దుప్పట్లు అందించడంలో భాగంగా మా వంతు కృషిగా ఈ సేవా కార్యక్రమంలో పాల్గొన్నా ము అన్నారు. ఈ కార్యక్రమంలో చిట్ట మూరు మండల పార్టీ అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు, ఈశంశెట్టి నటశేఖర్ యువత ప్రణీత్ యాదవ్, ఓం ప్రకాష్,మల్లి కళ్యాణ్, వేముల సునీల్,గుండాల సందీప్,అల్లం సాయి,పాల్గొన్నారు.

ముక్కంటి ఆలయం గోవులకు గ్రాసం కరవు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయ పరిపాలన ఏమాత్రం గాడిన పడలేదు. కొత్త ప్రభుత్వం వస్తూనే ఆలయంలో పూర్తి స్థాయిలో ప్రక్షాళన జరుగుతుందని అనుకున్న వారికి తీవ్ర నిరాశే ఎదురైంది. కేవలం దళారుల సంఖ్య మాత్రమే తగ్గింది. మిగిలినవన్నీ యథాతథం. నోరులేని గోవులకు వేసే పచ్చగడ్డి కూడా కరువైంది. ఆలయం గోవులకు పచ్చగడ్డిని అందించేది. భక్తులు దానిని కొనుగోలు చేసి గోవులకు తినిపించేవారు. అయితే గత పాలకుల పుణ్యమా అంటూ అది ప్రైవేటు పరం అయిపోయింది. అప్పటినుంచి కాంట్రాక్టరు పచ్చ గడ్డని సరఫరా చేస్తున్నారు. ప్రభుత్వం మారినా కూడా పచ్చగడ్డి కాంట్రాక్టు విధానంలో ఎటువంటి మార్పు రాలేదు. అయితే వినాయక చవితి నుంచి పచ్చగడ్డి సరఫరా జరగడం లేదు. ఆలయానికి తూర్పు గోపురం వద్ద సప్త గోకులం ఉంది. దక్షిణ గోపురం వద్ద కూడా ఐదు గోవులు ఉండేవి. భక్తులు పచ్చగడ్డిని కొనుగోలు చేసి ఆవులకు మేతగా పెట్టేవారు. అయితే వినాయక చవితి నుంచి పచ్చగడ్డి సరఫరా కావడం లేదు. దీంతో గోవుల సంఖ్య కూడా తగ్గిపోయింది. దక్షిణ గోపురం వద్ద కేవలం ఒక గోవును మాత్రమే భక్తులకు అందుబాటులో ఉంచారు. దానికి కూడా ఎండు గడ్డిని మేతగా వేస్తున్నారు. గత నాలుగు రోజులుగా పచ్చగడ్డి సరఫరా కాకపోయినా అధికారులు, నాయకులు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. తూర్పు, దక్షిణ గోపురాల ద్వారా ఆలయంలోకి వెళ్లే భక్తులు గోవులకు ప్రదక్షణ చేసి మొక్కుబడులు తీర్చుకునేవారు. అయితే గోవుల సంఖ్య తగ్గి పోవడంతో భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పచ్చగడ్డిని కూడా సరఫరా చేయడంలో దేవస్థానం అధికారులు విఫలమయ్యారు. అధికారులు ఇకనైనా స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సి ఉంది.

పౌష్టికాహారం ప్రాముఖ్యతపై అవగాహన

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : పోషణ మాస ఉత్సవాల్లో భాగంగా ముద్దమడి వైసి గ్రామంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ శ్రీకాళహస్తి వారి ఆధ్వర్యంలో పౌష్టికాహారం ప్రాముఖ్యతను తెలియజేస్తూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిడిపిఓ శాంతి దుర్గ మాట్లాడుతూ సెప్టెంబర్ ఒకటవ తేదీ నుంచి 30వ తేదీ వరకు ప్రాజెక్టు పరిధిలో ప్రతి గ్రామంలో కూడా రక్తహీనత, రక్తహీనత పరీక్ష, శిబిరాలు నిర్వహించడం, గ్రోత్ మానిటరింగ్, కాంప్లిమెంటరీ ఫీడింగ్, పోషన్ బి పడాయి బి, పర్యావరణ రక్షణ, సాంకేతికత కోసం మెరుగైన పాలన, పౌష్టికాహారం ప్రభావితం చేసే ప్రాంతాలు, మాస్ సెన్సిటైజేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పిల్లలకు బాల్య రంభ పూర్వ ప్రాథమిక విద్య ప్రధాన ఉద్దేశం పిల్లల సంపూర్ణ అభివృద్ధి తెలియజేశారు. అనంతరం పౌష్టికాహార పంపిణీ చేశారు. సూపర్‌వైజర్ బజావతి, ఎంఎస్‌కె ద్రాక్షయని, ఎంఎల్‌హెచ్‌పి ఉష, ఎఎన్ఎం నీరజ, ఎడబ్ల్యూడబ్ల్యూ కళావతి, గర్భిణీ బాలింతలు తల్లులు హాజరుఅయ్యారు.

ఘనంగా వినాయకుని నిమజ్జనాల కార్యక్రమాలు

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : హైందవ సనాతన భారతీయ సంస్కృతిని ప్రతిబింబిస్తూ వినాయక చవితిని హరిత పండుగగా జరుపుకునే మహాసంకల్పం మరియు వరదయ్యపాలెం మండలం తొండంబట్టు పంచాయతీ లో నాగనందాపురం గ్రామంలో వినాయక వినాయకుడి నిమర్జనం అంగరంగ వైభవంగా జరిగింది. శుక్రవారం నుండి వినాయక మంటపముల ఏర్పాటు,పూజలు,అన్నదాన వితరణ మరియు సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆదివారం మధ్యాహ్నం 3.00 గంటలకు ఊరు వీధిలో ఊరేగింపు జరిగింది. ఆ తర్వాత తెలుగు గంగ కాలవ నందు నిమజ్జన కార్యక్రమం జరిగింది.సాయంత్రం 06:00 గంటలకు ప్రశాంతంగా వాతవణంలో వినాయక స్వామి వేడుకలు ముగిసాయి. ఊరు పెద్ద అయినా.రమేష్ రెడ్డి. ధనంజయలు. గోపి. మణినాయుడు. లక్ష్మణుడునాయుడు మునిరత్నం, యూత్ పిల్లలు తదుపరులు పాల్గొన్నారు.ఆనంద కోలాహలం నడుమ సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ నిమర్జన .సంప్రదాయ సంప్రదాయ వాయిద్యాం, బృంద నృత్యాలు ప్రత్యేకతను సంతరించుకుంది. యువత చిందులు, లేగదూడ ఆనందపు గంతులను మించిపోయాయి.

రోడ్డు ప్రమాదంలో ఒక మహిళ మృతి

విశాలాంధ్ర - పుంగనూరు: రోడ్డు ప్రమాదంలో ఒక మహిళ మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది వివరాలు ఇలా ఉన్నాయి. అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం చంబకూరు గ్రామానికి చెందిన నూరునీషా 40 తన కుమారుడు బాబ్జాన్ తో కలిసి ఉదయం 5 గంటల సమయంలో పలమనేరు కు వెళ్లడం కొరకు పుంగునూరు మండలంలోని బైపాస్ రోడ్డు సర్కిల్లో ద్విచక్ర వాహనంపై వెళుతుండగా ఎదురుగా వాహనం రావడంతో ద్విచక్ర వాహనాన్ని పక్కకు మళ్ళించడంతో ప్రమాదం జరిగే అవకాశం ఉన్నదని గుర్తించిన తల్లి నూరునిసా 40 పక్కకు వాలి కింద పడడంతో తీవ్ర గాయాలు కావడం జరిగింది స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి ఆమెని ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా మార్గమధ్యంలో ఆమె మృతి చెందడం జరిగింది. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది పూర్తి వివరాలు దర్యాప్తులో తెలియాల్సి ఉంది.

విక్రమ్ జూనియర్ కళాశాలలో ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేట విక్రమ్ జూనియర్ కళాశాల నందు మంగళవారం నవజీవన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మీకుతెలుసా కార్యక్రమం ద్వారా ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆంద్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరి యు నియంత్రణ విభాగం సహకారంతో నవజీవన్ ఆర్గనైజేషన్ సి.సి పి.యు- ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మీకు తెలుసా? కార్యక్రమం నిర్వహించారు. హెచ్.ఐ.వి(ఎయిడ్స్)వ్యాప్తికి కారకాలు, ఎయిడ్స్ ఎలా వ్యాపించదు ఎయిడ్స్ లక్షణాలు ఏమిటి అన్న విషయాలు విద్యార్థులకు తెలియజేశారు. సమాజంలో చదువుకొని వ్యక్తులకు,యువత ఎయిడ్స్ పై అవగాహన కల్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో కాలేజీ డైరెక్టర్ కళాశాల డైరెక్టర్ కామిరెడ్డి.సుబ్బారెడ్డి, ప్రిన్సిపాల్ యమ్. అధ్యాపక బృందం, నవజీవన్ సంస్థ సి.సి- పి.యు.ప్రాజెక్ట్ మేనేజర్ కె.బాలాజి,ఓ.ఆర్.డబ్ల్యూ. శ్రావణి,ఏ.యన్.యమ్.హరిత తదితరులు పాల్గొన్నారు.

సముద్రపు ఒడ్డున మునిరాజా మృతదేహం

విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేట కావమ్మ గుడి సమీపంలో నివాసముండే మునిరాజా సోమవారం ఒకడు మండలం వాకాడు మండలం తూపిలిపాలెం బీచ్ వద్ద వినాయకుని విగ్రహం నిమజ్జనం చేస్తూ గల్లంతైన విషయం తెలిసిందే ముని రాజా తోపాటు అలల సుడిలో చిక్కుకున్న శ్రీనివాస్ బయటపడగా,సోమవారం ఫయాజ్ మృతదేహం మెరైన్ పోలీసులు కనుగొన్న విషయం తెలిసిందే.సోమవారం అర్ధరాత్రి వరకు మునిరాజా ఆచూకీ కొరకు పోలీసులు, మెరైన్ సిబ్బంది, గజ ఈతగాళ్లు తీవ్రంగా గాలించి విపలయత్నం చెందారు.మంగళవారం ఉదయం నుంచి మునిరాజా ఆచూకీ కొరకు పోలీసులు తమ గాలింపును కొనసాగించారు.మునిరాజా మృతదేహం శ్రీనివాససత్రం సమీపంలో సముద్ర తీరాన బయటపడినది.మునిరాజా మృతదేహాన్ని బాలిరెడ్డిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పంచనామా నిర్వహించి,మునిరాజా బంధువులు అందజేశారు.ఈ ఘటనతో నాయుడుపేటలోని ఫయాజ్,మునిరాజా స్నేహితులు శోకసంద్రంలో మునిగిపోయారు. చిన్నతనం నుంచి మిత్రులైన ఫయాజ్,మునిరాజా స్నేహబంధం మృత్యువులోనూ వీడలేదని వారి స్నేహితులు కన్నీటితో తెలిపారు.

శాస్త్రోక్తంగా రాజ గణపతి హెూమం

విశాలాంధ్ర - రేణిగుంట: రేణిగుంట పట్టణంలోని జిఎం స్ట్రీట్ లో శ్రీ అభయ వినాయక అసోసియేషన్ ఆధ్వర్యంలో ఐదురోజుల పాటు నిర్వహిస్తున్న వినాయక చవితి మహెూత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు మంగళవారం ఉదయం వినాయకుడి మండపం ముందు అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మణ్ దంపతులు చేతుల మీదుగా గణపతి హెూమంను జరిపించారు. అర్బన్ సీఐ శరత్ చంద్ర, టిడిపి పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా,కన్నా రెడ్డి,వార్డు సభ్యులు ఎంజీ రాజేష్,బిజెపి నాయకులు బీడీ బాలాజీ,అరుణ్, ముని పూజలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అతిథులకు కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలు అందించి గౌరవప్రదంగా సత్కరించారు. మధ్యాహ్నం జూలియన్ రాజు తనయుడు అనిల్,సుమశ్రీ దంపతుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.సుమారు 500 మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ముఖ్య సలహాదారులు జూలియన్ రాజు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రీ అభయ వినాయక అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక చవితి సంబరాలను జరుపుకుంటున్నామని తెలిపారు. స్వామి వారి హెూమం లో అర్బన్ సి ఐ పాల్గొనటం ఆనందంగా ఉందని అన్నారు.బుధవారం జరగబోయే స్వామివారి ఊరేగింపు నిమర్జన మహెూత్సవంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మణ్,కమిటీ సభ్యులు సుబ్బు,దినేష్, సుమన్, పవన్, కళ్యాణ్, ధనుంజయ్, గణేష్,ప్రదీప్,ముని,సుధ,గజ,హేమాద్రి పాల్గొన్నారు.

రాయితీపై ఉలవలు పంపిణీ

విశాలాంధ్ర - పుంగనూరు: రాయితీపై ఉలవలు పంపిణీ కార్యక్రమాన్ని మండలంలోని బండ్ల పల్లె ఏతురు పంచాయతీ పరిధిలో వ్యవసాయ శాఖ అధికారిని జ్యోతి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి జనసేన పట్టణ అధ్యక్షులు నరేష్ రాయల్ పాల్గొని రైతులకు రాయితీపై ఉలవలు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా మాధవ రెడ్డి మాట్లాడుతూ మండలంలో ఉన్న వేరుశెనగ వేయని రైతులుకు ప్రత్యన్నయ్య పంటగా ఉలవలు వేసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం రాయితీపై ఉలవలు పంపిణీ చేయడం జరిగిందన్నారు గతంలో ఉన్న వైయస్సార్ పార్టీ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచి తీవ్ర ఇబ్బందులు పెట్టడం జరిగిందన్నారు కానీ మా ఉమ్మడి ప్రభుత్వం వచ్చిన నాటి నుండి సకాలంలో వేరుశెనగ విత్తనాలు ఇవ్వడంతో పాటు ఉలవలు కూడా రాయితీపై ఇవ్వడం జరిగిందన్నారు అదేవిధంగా రైతులుకు కావలసిన డ్రిప్పు ఎరువులు మందులు అన్ని సకాలంలో రాయితీపై ఇవ్వడం జరుగుతుందన్నారు పేద రైతుల అభివృద్ధి కోసం ఉమ్మడి ప్రభుత్వం పని చేస్తుందన్నారు రైతులు వ్యవసాయం చేయడం కోసం పెట్టుబడిగా ప్రతి సంవత్సరం 20000 రూపాయలు రైతన్న ఖాతాకు జమ చేయడం జరుగుతుందన్నారు రైతే రారాజు అనే నినాదంతో మా ప్రభుత్వం ముందుకు వెళుతున్నదని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు జనసేన నేతలు అధికారులు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులకు ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

విశాలాంధ్ర -చిత్తూరు : నగరంలోని విభిన్న ప్రతిభావంతులకు తను వంతు ఆర్థిక సాయం అందించి చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ తను ఉదారతను మంగళవారం బీవీ రెడ్డి కాలనీలో గల చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ను పలువురు విభిన్న ప్రతిభావంతులు కలిశారు. ఈ సందర్భంగా ఈ నెల 23న అంతర్జాతీయ సంజ్ఞా భాషల దినోత్సవం సంధ్భముగా జిజేయం చారిటబుల్ ఫౌండేషన్ తరపున 50వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.

దేశం నాయకులు శ్రీనివాసయాదవ్ మృతి బాధాకరం

మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళీ నాయుడు

విశాలాంధ్ర - తొట్టంబేడు : తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీనివాసయాదవ్ మృతి బాధాకరమని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళీ నాయుడు అన్నారు. తొట్టంబేడు మండలం చోడవరం గ్రామ పంచాయితీకి చెందిన వంకాయల శ్రీనివాసయాదవ్ గుండెనొప్పితో అకస్మాత్తుగా మృతి చెందడంతో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సూచనల మేరకు మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళీ నాయుడు శ్రీనివాస యాదవ్ భౌతికకాయానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం చరవాణి ద్వారా ఎమ్మెల్యే వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపి, తెలుగు దేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. చరవాణి ద్వారా బొజ్జల బృందమ్మ, రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ చోడవరం చంద్రారెడ్డి, బీసీ సెల్ నాయకుడు సురేంద్ర యాదవ్, తాతయ్య, యర్రయ్య, గుర్నాధం తదితర నాయకులు పాల్గొన్నారు.

జాబ్ మేళాకు విశేష స్పందన

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జేకేసీ, ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజ్, సిడాప్, డీఆర్డీఏ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పట్టణం లోని ఎస్సీయే ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో మంగళవారం నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. ఈ జాబ్ మేళాకు వివిధ రంగాలకు చెందిన ఏడు బహుళ జాతీయ కంపెనీల హెచ్ఆర్ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ జాబ్ మేళాకు 114 మంది యువతీ యువకులు వివిధ కంపెనీలలో ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఇందులో 69 మంది వివిధ కంపెనీల్లో ఉద్యోగ అర్హత పొందారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డాక్టర్ ఎం. శ్రీలత, జేకేసీ కో-ఆర్డినేటరు బి.సతీష్, జేకేసీ ఎఫ్ టీఎం గిరిజ, కళాసృష్టి అధ్యక్షులు జి దశరదాచారి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి లోకనాథం, ప్లేస్ మెంటు ఆఫీసర్ ఏ.గణేష్, ఎన్. లక్ష్మీ మోహన్, పి వినయ్, నైపుణ్యాభివృద్ధి సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

ఆకట్టుకున్న శాస్త్రీయ నృత్యాలు

విశాలాంధ్ర - గంగవరం : గంగవరం సాయి గార్డెన్ సిటీలో ఉన్న వినాయక స్వామి దేవస్థానం నందు చిన్నారులు ప్రదర్శించిన శాస్త్రీయ నృత్యాలు ఆకట్టుకున్నాయి. వినాయక చవితి నవరాత్రులు సందర్భంగా సాయి గార్డెన్ సిటీలో సంప్రదాయబద్దంగా రోజుకు ఒక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం శాస్త్రీయ నృత్యాలు ప్రదర్శించారు. చిన్నారులకు నిర్వాహకులు గుణశేఖర్, ఆనందబాబు, శ్రీనివాసులు రెడ్డి, దేవకుమార్, డాక్టర్ మాధవి, తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి తులసినాథం నాయుడు బహుమతులను అందించారు.

గంధోత్సవానికి ముస్తాబైన వేనాడు దర్గా

విశాలాంధ్ర-తడ : మతసామరస్యానికి ,హిందూ ముస్లిం ప్రతీకగా వేనాడు దీవిలో వెలసి ఉన్న హజరత్ షేక్ దావూద్ షావలి అల్లా తాత దర్గా 29వ గంధోత్సవానికి వేనాడు గ్రామం ముస్తాబయింది. ఈ గంధోత్సవానికి నిర్వాహకులు దర్గా వద్ద అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. 144 అడుగుల పొడవు గల సమాధిలో ప్రతి ఏటా నిర్వహించే గంధోత్సవం ఈ ఏడాది ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. గంధోత్సవం సందర్భంగా దర్గా వద్ద విద్యుత్ దీపాలు, పూలతో అలంకరించారు. దర్గాకు వచ్చే భక్తుల రద్దీ దృష్ట్యా పోలీస్ అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేసారు. ఆంధ్ర తమిళనాడు కర్ణాటక మహారాష్ట్ర కేరళ రాష్ట్రాల నుండి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ వారు 20 ప్రత్యేక బస్సులను నడుపుతున్నారు. వేనాడు గ్రామంలోని గ్రామ పెద్ద ఇంటి నుండి గంధాన్ని తలపై ఊరేగింపుగా బాణాసంచా వేడుకలతో దర్గా వద్దకు గంధాన్ని తెచ్చి సమాధిపై లేపనం చేసి, ముస్లిం సాంప్రదాయంతో ప్రార్ధనలు నిర్వహించి భక్తులకు గంధాన్ని అందిస్తారు. ఈ కార్యక్రమానికి భక్తులు వేల సంఖ్యలో పాల్గొననున్నారు.

బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటి నగరంలోనే గ్రామ దేవత అయిన శ్రీ బంగారం ఆలయంలో మంగళవారం ఉదయం అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేక పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల నుండి ఆలయం వద్ద పొంగల్ లు పెట్టి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కే ప్రసాద్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కార్యదర్శి చంద్రశేఖర్, భక్తులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు

శ్రీకాళహస్తిలో కార్మిక సంఘాల రాస్తారోకో విజయవంతం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కని కార్మిక సంఘాలు ఘోషించాయి. విశాఖ స్టీలును ప్రయివేట్ పరం చేయాలని చూస్తే ఊరుకోబోమని హెచ్చరించాయి. శ్రీకాళహస్తిలో విశాఖ ఉక్కు ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా సీఐటీయూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మంగళవారం నాయకులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య మాట్లాడుతూ విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మూడేళ్లుగా కార్మికులు ఆందోళనలు చేపడుతున్నా కేంద్రానికి కనీసం చీమకుట్టినట్టు కూడా లేదని మండిపడ్డారు. తాము అధికారంలోకి వస్తే విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుతామనీ, విశాఖ ఉక్కును దక్కించుకుంటామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఇప్పుడు ఏమయ్యారని ప్రశ్నించారు. లాభాల్లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను, పరిశ్రమలను కార్పొరేట్లకు కట్టబెట్టడం, నష్టాల్లో, అప్పుల్లో కూరుకుపోయిన కార్పొరేట్ సంస్థలను దత్తత తీసుకోవడం మోడీ ప్రభుత్వానికే చెల్లిందని ఎద్దేవా చేశారు. ఇకనైనా మోడీ ప్రభుత్వం విశాఖ ఉక్కు ప్రైవేటుకరణ ఆలోచన విరమించుకోవాలని సూచించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య, ఏఐటీయూసీ నాయకులు మురళి, వైఎస్ మణి, సీఐటీయూ నాయకులు గంధం మణి, రాపూరు సుబ్రమణ్యం, వెంకటేష్, వేణు, రాజా, అన్వర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

శవ రాజకీయాలలో దిట్ట జగన్ రెడ్డి: టిడిపి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : తన సొంత బాబాయి హత్యను కూడా స్వార్ధ ప్రయోజనాలకు వాడుకొని, అధికారం కోసం నైతిక విలువలను గాలికి వదిలేసి రక్త దాహంతో రగిలి పోయే జగన్ రెడ్డి శవ రాజకీయాలలో దిట్ట అని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం నాయకులు ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనం తనకు అధికారం దూరం చేశారనే కక్షతో రాష్ట్రంపై పగబట్టిన జగన్ రెడ్డి, లక్షలాదిమంది జనాన్ని జల సమాధి చేయాలని తన మనుషుల ద్వారా అతి బరువైన బోట్లను వరద ప్రవాహంలో వదిలి ప్రకాశం బ్యారేజిని కూల్చేయడానికి క్రిమినల్ ప్లాన్ చేసినట్లు అనుమానం వ్యక్తం చేశారు. వైసిపి అధికారంలో ఉన్నప్పుడు జగన్ రెడ్డి బృందం ధన దాహం తీర్చుకోవడానికి బుడమేరుకు గండ్లు కొట్టి, ఆక్రమించుకుని ప్లాట్లు వేసుకుని అమ్మేసిన కారణంగానే ఈరోజు విజయవాడ నగరం వరద నీటిలో చిక్కుకొని ప్రజానీకం విలవిలలాడారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వన్నెకుల క్షత్రియ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు సుబ్రహ్మణ్యం అలియాస్ బుజ్జి, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, ఐటిడిపి తిరుపతి జిల్లా నాయకుడు చింత గింజల సునీల్, భాస్కర్, మణి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర - పాకాల : ఎయిడ్స్ వ్యాధి పట్ల విద్యార్థులందరూ అవగాహన కలిగి ఉండాలని కోర్ ఎన్జీవో ప్రోగ్రాం ఫీర్ ఎడ్యుకేటర్ బాలాజీ తెలిపారు. మంగళవారం స్థానిక పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కోర్ ఎన్జీవోప్రోగ్రామ్ సంస్థ వారు హెచ్ఐవి పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి కి మందులు లేవని నివారణ ఒక్కటే మార్గమని అందువలన విద్యార్థులందరూ ఎయిడ్స్ వ్యాధి సంక్రమణ పై అవగాహన కలిగి ఉండాలన్నారు .అపరిచిత వ్యక్తులతో లైంగిక సంబంధాలు పెట్టుకోరాదని, ఒక్కసారి వాడిన సిరంజి లను మరల వాడరాదన్నారు .రక్తమార్పిడి సమయాలలో బ్లడ్ బ్యాంకుల నుండి మాత్రమే రక్తాన్ని స్వీకరించాలని ఈ విషయాల పై ప్రజలలో సైతం అవగాహన కల్పించి ఎయిడ్స్ రహిత సమాజ స్థాపన లో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఓఆర్డబ్ల్యూ లక్ష్మి , అధ్యాపకులు , విద్యార్థులు పాల్గొన్నారు

ఎమ్మెల్యే ఆదిమూలంపై ఆరోపణలు ఖండిస్తూ

అంబేద్కర్ విగ్రహం వద్ద మహిళలు ధర్నా

విశాలాంధ్ర - పిచ్చాటూరు : సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆయనకు మద్దతుగా పిచ్చాటూరు మండలం అంబేద్కర్ విగ్రహం వద్ద ఆరోపణలను ఖండిస్తూ దళిత సంఘ నాయకులు, మహిళలు ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది. వారు మాట్లాడుతూ ఆదిమూలం అమాయకుడని ఆయన మీద కావాలనే ఈ ట్రాప్‌లో దింపి ఆయనకు రాజకీయ సమాధి కట్టాలని దుష్టశక్తులు పండిన ఉచ్చులు తగులుకున్నారన్నారు. ఆమె హైదరాబాదులో ఇచ్చిన ప్రెస్ మీట్లో అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. మా నాయకుడు ఎదుగుదలను ఓర్వలేకే మహిళను అడ్డం పెట్టుకొని రాజకీయంలో ఎదగకుండా అణిచివేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అనంతరం స్థానిక పిచ్చాటూరు పోలీస్ స్టేషన్లో వరలక్ష్మిపై ఆమెకు సహకరించిన రాజకీయ నాయకులపై కేసు నమోదు చేయాలని దళిత సంఘ నాయకులు ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు కరివర్ధన్, నాగరాజు, రజిని, రుకేష్, రవి, ఏకాంబరం, రమేష్ దళిత సంఘ నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఆర్ఎంపీలు పీఎంపీలు హానికర వైద్య సేవలు చేయరాదు

మెడికల్ ఆఫీసర్

విశాలాంధ్ర-గుడిపాల : మండలంలోని గుడిపాల పీహెచ్సీ పరిధిలో ఆర్ఎంపీలు పీఎంపీలు క్లినిక్ లకు వచ్చే రోగులకు ప్రథమ చికిత్స మాత్రమే అందించాలని హానికర వైద్య సేవలు చేయరాదని గుడిపాల పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ సంధ్య అన్నారు జిల్లా కలెక్టర్ మరియు వైద్య ఆరోగ్యశాఖ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంధ్య మండలంలోని ప్రైవేటు ఆర్ఎంపి పి.ఎం.పి క్లినిక్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్ఎంపి పి.ఎం.పి వైద్య సహాయకులు ఇంజక్షన్లు సెలైన్లు నేబలైజర్లు మరియు ఎటువంటి రక్త పరీక్షలు క్లినిక్ లో నిర్వహించకూడదని అదేవిధంగా మందుల షాపులను క్లినిక్కు నిర్వహించకూడదన్నారు ఎలాంటి హానికరం వైద్య సేవలు గాని అబార్షన్ చేయుట కాన్పు చేయుట మొదలగు హానికర వైద్య సేవలు అందించకూడదని తెలిపారు అలా కాకుండా వైద్య సేవలో అందించినట్లయితే చట్టరీత్యా శిక్షఅర్హులు అవుతారని తెలిపారు. పిల్లారి కుప్పంలో ఆర్.ఎం.పి క్లినిక్ తనిఖీ .. మండలంలోని ఎగువ పెల్లారి కుప్పంలోని ఆర్ఎంపి క్లినిక్ ను మెడికల్ ఆఫీసర్ సంధ్య తనిఖీ చేశారు అక్కడ ఉన్న ప్రైవేట్ క్లినిక్ పై అధిక సంఖ్యలో ప్రజల నుండి ఫిర్యాదులు అందడంతో మంగళవారం క్లినిక్ ను తనిఖీ చేసి అక్కడి మందులను పరిశీలించారు ఇక్కడ వైద్యం చేసుకున్న చాలామంది వరకు ప్రజలకు వైద్యం వికటించినట్లు సమాచారం ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ సంధ్య మాట్లాడుతూ ఇదేవిధంగా ఫిర్యాదులు వచ్చినట్లయితే క్లినిక్ పై చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించినట్లు సమాచారం.

వరద బాధితులకు రైజ్ పవర్ కంపెనీ అధినేత

సంజయ్ గుప్తా రూ.50 లక్షలు విరాళం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : విజయవాడ వరద బాధితులకు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి సన్నిహితుడు, రైజ్ పవర్ కంపెనీ అధినేత గరుడపల్లి సంజయ్ గుప్తా రూ.50 లక్షల రూపాయలను విరాళంగా అందించి వరద బాధితులకు బాసటగా నిలిచారు. ఈ మేరకు మంత్రి నారా లోకేష్‌ను కలిసి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో రూ.50 లక్షల రూపాయల చెక్కును అందజేసి రైజ్ పవర్ కంపెనీ అధినేత సంజయ్ గుప్తా ధాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సంజయ్ గుప్తా మాట్లాడుతూ బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి సూచనల మేరకు విజయవాడ వరద బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధికి తనవంతు సాయంగా రూ.50 లక్షల రూపాయల చెక్కును మంత్రి నారా లోకేష్‌కు అందజేసినట్లు తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలకు విజయవాడ ప్రజలు అన్ని విధాల నష్టపోవడం చాలా బాధాకరమైన విషయం అన్నారు. తీవ్రంగా నష్టపోయిన విజయవాడ ప్రజలకు తన వంతు సహాయంగా రూ.50 లక్షలు అందించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో తనవంతు సహాయం వరద బాధితులకు సహాయం చేయడానికి ముందుకు రావాలని కోరారు.

వారపుసంత లో దొంగలు పడ్డారు

విశాలాంధ్ర-వెదురుకుప్పం: మండల కేంద్రంలో ప్రతి మంగళవారం నిర్వహించే వారపుసంత లో వరుసదొంగతనాలు జరుగుతున్నాయని బాధితులు వాపోతున్నారు. సంతకు వచ్చే వారి నుంచి డబ్బులు, సెల్ ఫోన్లు దోచుకుంటున్నారు.ఈ క్రమంలో గతంలో కూడా బాధితులు పోలీసులకు ఫిర్యాదులు చేసినట్లు తెలిసింది. కాగా మంగళవారం వారపుసంత లో కీలకమైన ఓ పంచాయితీ అధికారి సెల్ ఫోన్ చోరీకి గురైంది.గతంలో చాలా సందర్భాల్లో సంతలో సామాన్యుల తో పాటు అధికార యంత్రాంగం కూడా వస్తువులు పోగొట్టుకుని పోలీసులను ఆశ్రయించిన సందర్భాలు ఉన్నాయి.మండల కేంద్రంలో జరిగే వారపు సంతకు చుట్టుపక్కల గ్రామాలనుంచి భారీగా తరలివస్తుంటారు.నిబంధనలు ఉల్లంఘించి రహదారిపై నిర్వహించే ఈ వారపు సంత వల్ల వాహనరాకపోకలకు ఇబ్బందులు తప్పడం లేదు.స్థానిక పోలీస్‌స్టేషన్ కు కూతవేటు దూరం లో సంత నిర్వహణ జరుగుతోంది.వరుస దొంగతనాలు జరుగుతున్న భద్రత కల్పించడం లో పోలీసులు విఫలం అయ్యారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.మండలంలో చవటగుంట, పచ్చికాపల్లం, దేవలంపేట లలో నిర్వహించే వారపుసంత లలో పోలీసులు భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

అంగన్వాడీ ఉద్యోగాలకు ధరఖాస్తులు చేసుకోండి

విశాలాంధ్ర - కార్వేటినగరం: ఐసీడీఎస్ కార్వేటినగరం పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలకు అర్హులైన అభ్యర్థులు ధరఖాస్తులు చేసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీవో పద్మసునంద మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్వేటినగరం ఐసీడీఎస్ పరిధిలోని వెదురుకుప్పం, శ్రీరంగరాజపురం, కార్వేటినగరం మండలాల్లో ఉన్న అగన్వాడీ వర్కర్లు, మినీవర్కర్లు, హెల్పర్ల ఉద్యోగాలని భర్తీ చేయడం జరుగుతుందన్నారు. ఆయా ఉద్యోగాలకు తగిన విద్యార్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 21వ తేదీ లోపు ధరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు. -ఖాళీల వివరాలిలా....-శ్రీరంగరాజపురంపెద్దకొండేపల్లి అంగన్వాడీ వర్కర్ (ఓసీ), డీకే మర్రిపల్లి అంగన్వాడీ వర్కర్(ఎస్సీ) కొత్తపల్లిమిట్ట అంగన్వాడీ వర్కర్ (ఎస్సీ)-వెదురుకుప్పంతంగే లిమిట్ట మినీ అంగన్వాడీ ఓసీ, ముతాలం మినీ అంగన్వాడీ (ఓసీ), కురివికుప్పం అంగన్వాడీ హెల్పర్ (ఓసీ), నచ్చుకూరు అంగన్వాడీ హెల్పర్ (ఓసీ), సీకే పురం అంగన్వాడీ హెల్పర్ (బీసీ-డీ)-కార్వేటినగరం..పద్మసరస్సు అంగన్వాడీ హెల్పర్(ఎస్టీ), జగనాధపురం అంగన్వాడీ హెల్పర్(ఎస్టీ), ఆర్కేవీబీపేట అంగన్వాడీ హెల్పర్ (బీసీ-బీ)పై తెలిపిన ఉద్యోగాలకు విద్యార్హత కలిగిన అభ్యర్థులు 12వ తేదీ నుంచి 21వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు తమ ధరఖాస్తులను కార్వేటినగరం ఐసీడీసీ ప్రాజెక్టు కార్యాలయంలో అందించాలని తెలిపారు.

మురికి నీటిని తొలగించండి -జ్వరాల బారిన పడకండి

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : మురికి నీటిని తొలగించండి జ్వరాలు బారిన పడకుండా దోమలు నివారించుకుని జాగ్రత్తగా ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి డివిఎన్ వెంకటేశ్వర్లు మంగళవారం గిరిజనులకు దోమల నివారణ పై సూచనలు అవగాహన కల్పించారు. ప్రాథమిక ఆరోగ్య వైద్య అధికారి దివాకర్ సూచనల మేరకు ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది కాటూరు పంచాయతీ పరిధిలోని గిరిజన కాలనీలలో దోమల నివారణ మలేరియా జ్వరాలు పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డివిఎన్ వెంకటేశ్వర్లు గిరిజనులతో మాట్లాడుతూ అసలే వర్షాకాలం.. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అటవీ ప్రాంతానికి దగ్గరగా,నదీ ప్రవాహానికి సమీకపంగా జీవి జీవిస్తున్న గిరిజన కాలనీవాసులు జ్వరాలు బారిన పడకుండా ఉండాలన్నారు, దోమల సంఖ్య పెరగడంతో డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, మెదడు వాపు వ్యాధి, మరియు బోధకాలు వ్యాధులు వ్యాపిస్తాయి అన్నారు, ఇతర అంటు వ్యాధులు ఒకరినుంచి మరొకరికి వ్యాప్తిస్తాయన్నారు నివాసాలు దగ్గరగా ఉన్న మురికిగుంటలు నీటి నిల్వలు, శుభ్రపరుచుకోవాలన్నారు, డెంగ్యూ కారక దోమకాటు ప్రభావం ఎక్కువగా ఉంటుందన్నారు, డెంగ్యూ ఈడిస్ ఈజిప్టి అనే ఆడ దోమలు కుట్టడం ద్వారా వ్యాపిస్తుందన్నారు, ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

గిరిజన కాలనీ సమస్యలను పరిష్కరించండి

విశాలాంధ్ర-దొరవారిసత్రం: దొరవారిసత్రం మండల పరిధిలోని శ్రీధనమల్లి పంచాయితీలోని కుమ్మరి కండ్రిగ గిరిజన కాలనీలో సమస్యలను పరిష్కరించాలని ఎండీవోకు సింగయ్యకు వినతి పత్రాలను సిపిఎం కార్యదర్శి చంద్రశేఖర్ తెలిపారు.వెంటనే స్పందించిన ఎండీవో వారి సిబ్బంది సిపిఎం నాయకులతో ఆ గ్రామాని సందర్శించారు.అనంతరం గ్రామస్థులు రాకపోకలు సాగించడానికి రోడ్డు, తాగేందుకు నీరు, సన్మానంకు వెళ్లడానికి అసలు దారి లేదు. అదే విధంగా చిన్న పిల్లలకు అంగనవాడీ స్కూల్ లేవని పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకోని వెళ్లారు. అనంతరం ఎంపిడీవో సింగయ్య వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరిస్తామన్నారు. వీరితోపాటు ఎవో రఘురామయ్య, పంచాయితీ కార్యదర్శి ఖాధర్ మస్తాన్,సిపిఎం నాయకులు మున్నేయ్య,భీమ్ సేవా రాష్ట్ర నాయకులు దమ్మయి ప్రభాకర్,స్థానిక నాయకులు ప్రసాద్ రెడ్డి తదితరులు ఉన్నారు.

పిల్లలకు తల్లి వంటకం ద్వారా మరిన్ని పోషకాహారం

విశాలాంధ్ర- పుత్తూరు టౌన్ : పోషకాహార మాసోత్సవాలు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన పోషకాహార మాసోత్సవాలు సెప్టెంబర్ 1 నుంచి 30 వ తారీఖు వరకు వివిధ అంగన్వాడి కేంద్రాలలో నిర్వహించారు. మంగళవారం వడమాల పేట మండలం యస్ బి ఆర్ పురం అంగన్వాడి కేంద్రంలో పీడీ జయలక్ష్మి మాట్లాడుతూ తల్లులకు పిల్లలకు తల్లి చేతి వంటకం ద్వారా మరిన్ని పోషకాహారం మాత్రమే కాక దానితో పాటు రుచికరమైన ఆహారాలు, పోషక విలువలతో కూడిన ఆహారాలను ఎలాగ తయారు చేయాలో భాగస్వామ్య పద్ధతిలో నిర్వహించి రాగిపిండి, ఆకుకూరగాయలతో పకోడ, రాగిపిండి లడ్డు బాలామృతం కుడుములను అంగన్వాడి కార్యకర్తల ద్వారా తయారు చేయించి చూపించారు. తృణాధాన్యాలను ఆకుకూరలను ఆహారం లో ప్రతి రోజు తినాలని అంగన్వాడి సేవలను అందరూ ఉపయోగించుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పీడీ జయలక్ష్మి, సీడీపీవో మేడం పద్మజ, సూపర్వైజర్ రోజరమణీ, పంచాయితీ సెక్రటరీ జోత్స్నాదేవి, జీఎంఎస్కె మహేశ్వరి, ఎఎన్ఎం కల్పన, అంగన్వాడి కార్యకర్తలు సుజాతమ్మ,లక్ష్మీదేవి, జయలక్ష్మి, హెల్పర్లు, గర్భవతులు, బాలింతలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

గాలి భాను ప్రకాష్‌పై హత్యాయత్నం చేసిన

నిందితులపై చర్యలు తీసుకోండి : టీడీపీ

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: తెలుగుదేశం పార్టీ నగరి నియోజకవర్గ నేటి శాసనసభ్యులు నాటి నియోజకవర్గ బాధ్యులైనటువంటి గాలి భాను ప్రకాష్ పై హత్యాయత్నానికి ప్రయత్నించిన దుండగులు మీద కేసు నమోదు చేసిన వారిని తక్షణమే అరెస్ట్ చేయాలని తెలుగుదేశం పార్టీ నగరి పట్టణ ఆర్గనైజింగ్ సెక్రటరీ సలీం మరియు పట్టణ తెలుగు యువత అధ్యక్షులు.శ్రీధర్ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు మరియు కార్యకర్తలు ఈరోజు స్థానిక నగరి పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేశారు. గత సంవత్సరం అక్టోబర్ నెల 13వ తారీఖున అప్పటి తెలుగుదేశం పార్టీ నగరి నియోజకవర్గ బాధ్యులు. గాలి.భాను ప్రకాష్ తిరుపతి నుంచి పార్టీ కార్యక్రమం నిమిత్తం నగరి కి విచ్చేస్తుండగా అతని ప్రయాణిస్తున్న రెడ్ కలర్ స్కార్పియో వాహనం నగరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి దగ్గరికి చేరుకోగా అప్పటికే ప్రణాళిక బద్దంగా అప్పటి మంత్రి ఆర్కే.రోజా ఆదేశాల మేరకు, రోజా సోదరుడైనటువంటి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో దాడి కోసం మాటువేసిన వైసిపి కార్యకర్తలు మూకుమ్మడిగా స్కార్పియో వాహనం మీద దాడి చేయడం ప్రారంభించారు, కాస్త ముందుకు వెళ్ళినా కూడా గాలి భాను ప్రకాష్ ప్రాణాలకే ముప్పు ఏర్పడేది. తమ నాయకుడు రాకపోవడంతో ఆందోళనకు గురైన తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు, గాలి భాను ప్రకాష్ దాడిని తెలుసుకొని నగరి ఏరియా ఆసుపత్రి దగ్గరకు చేరుకుని తమ నాయకుడి మీద దాడి అమానుషమని రోజా కి వ్యతిరేకంగానూ, దాడి చేసిన దుండగులకు వ్యతిరేకంగానూ నినాదాలు చేస్తూ, దాడిని ఖండించి రోడ్డుమీద బైఠాయించడం జరిగినది, ఆ తరువాత తమ నాయకుడు గాలి భాను ప్రకాష్‌ని తీసుకొని నగరి ఏరియా ఆసుపత్రి నుంచి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీగా వచ్చి స్థానిక నగరి పోలీస్ స్టేషన్ నందు అప్పటి సీఐ బి.ఎన్ సురేష్ తో దాడికి ప్రయత్నించే వారి మీద కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేయడం జరిగినది. గాలి.భాను ప్రకాష్ మీద హత్యాప్రయత్నానికి ప్రయత్నించిన దుండగులు నేటికీ రోడ్లమీద కాలర్ ఎగరవేసుకొని తిరుగుతున్నారని, వారు సమాజంలో సంఘ విద్రోహశక్తులుగా వ్యవహరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కన్నయ్య, సైదలీ, షేక్ కళాందర్, జాకీర్, కరిముల్లా, విక్కీ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

10 నుంచే దశలవారీగా ఆందోళన:డాక్టర్ హేమశ్రీ

విశాలాంధ్ర కార్వేటినగరం: వైద్య సిబ్బంది విధులకు ఆటంకం కలిగించే జీవొ 85ను వెంటనే రద్దు చేయాలని కత్తెరపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ హేమశ్రీ డిమాండ్ చేశారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైద్యాధికారిణి డాక్టర్ హేమశ్రీ మాట్లాడుతూ వైద్య సిబ్బంది విధులకు ఆటంకం కల్పించే జీవ నంబర్ 85ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 15వ తేదీ చలో విజయవాడ కార్యక్రమం జరుగుతుందని, 16వ తేదీ నుంచి జీవొ 85 ని రద్దు వరకు నిరవదిక నిరాహార దీక్ష చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు.

ఘనంగా రాయల్ పీపుల్ ఫ్రంట్ అధ్యక్షుని జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - పుంగనూరు: రాయల్ పీపుల్ ఫ్రంట్ నియోజకవర్గ అధ్యక్షులు పట్టణంలో అందరికీ సుపరిచితుడు సామాజిక నేత ప్రజా నేత పోగుల జనార్దన్ రాయల్ జన్మదిన వేడుకలను బలిజ సేవా సంఘం ఆయన అభిమానులు శ్రేయోభిలాషులు సామాజిక నేతల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఒకరికొకరు పంచుకొని తినిపించుకుని ఘనంగా జరుపుకున్నారు అదేవిధంగా ఆయన జన్మదిన సందర్భంగా పట్టణంలో నిరాసితులుగా ఉన్న వారందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారి మిత్రులు మాట్లాడుతూ జనార్దన్ రాయల్ సామాజిక సేవలు రానున్న రోజుల్లో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆయన సామాజికంగా ఆర్థికంగా ఎంతో ఎత్తుకు ఎదగాలని కోరుకుంటున్నామన్నారు దేవదేవుని ఆశీస్సులు ఆయనకు నిండుగా ఉండి ఆరోగ్యంగా వందేళ్ళ వర్ధిల్లాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బంధువులు సామాజికవేత్తలు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు..

వరద ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్సీ

విశాలాంధ్ర - కుప్పం : విజయవాడలోని 30వ డివిజన్ బుడమేరు వాగు, కోడూరు వారి వీధి, ముంపుకు గురైన ప్రాంతాలను తెలుగు దేశం పార్టీ కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పరిశీలించారు. వరద ముప్పుకు గురైన ఇళ్లను అధికారులతో కలిసి పరిశీలించి ప్రభుత్వం నుంచి అందవలసిన సహాయ సహకారాలు అందుతున్నాయా లేవా అని స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ముంపుకు గురైన బుడమేరు వాగు, కోడూరు వారి వీధి లో పర్యటించి ఇంటింటికి వెళ్లి ప్రజల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. వారికి ధైర్యం చెప్పి అధికారులను వీలైనంత త్వరగా నష్టపరిహారాన్ని అందించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ఆదేశించారు. ముంపు ప్రాంతాల్లో ఇబ్బందులను చూసి ఆయన చలించి పోయారు. ఇంటి వద్ద నిలిచివున్న మురికి నీటిని వెంటనే తొలగించాలని పారిశుద్ధ కార్మికులను ఆదేశించారు. పారిశుద్ధ కార్మికులు చేపడుతున్న పనులను పరిశీలించి పారిశుద్ధ కార్మికులను అభినందించారు.

ఆక్టోబరు 4 నుండి తిరుమల నాద నీరాజనం

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా టిటిడి శ్రీ వేంకటేశ్వర ఉన్నత వేద అధ్యయన సంస్థ ఆధ్వర్యంలో ఆక్టోబరు 4 నుండి 12వ తేదీ వరకు తిరుమలలోని నాద నీరాజనం వేదికపై ప్రముఖ పండితులతో శ్రీనివాస వేద విద్వత్ సదస్సు నిర్వహించనున్నారు. ప్రతి రోజు ఉదయం ఉదయం 5 నుడి 6.30 గంటల వరకు చతుర్వేద పారాయణం, దేశంలోని ప్రముఖ పీఠాధిపతులు, మఠాధిపతులు, వేద పండితులతో వేద విజ్ఞానంపై సదస్సు నిర్వహించనున్నారు. ఇందులో వేదాలలోని ఆధునిక విజ్ఞానం, వేదాల్లోని సనాతన ధర్మం, వేదాల్లోని పురుషార్థలు, సమాజానికి అవసరమైన వేదభాష్యం, వేదాలలో భగవత్ తత్వం, వేదం -వేదాంగాలు, వేదం-ఉపనిషత్తుల సందేశం,తదితరఅంశాలపైఉపన్యసించ నున్నారు.

గూడూరులో పరమవీర చక్ర అబ్దుల్ హమీద్ వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో మంగళవారం ఆల్ ఇండియా తన్జీమ్ ఏ ఇన్సాఫ్, సీపీఐ ఆధ్వర్యంలో హవీల్దార్, పరమవీరచక్ర అబ్దుల్ హమీద్ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, ఏఐటీయూసీ, ఇన్సాఫ్ నాయకులు హాజరయ్యారు. తొలుత కమాండర్ అబ్దుల్ హమీద్ చిత్రపటానికి పూలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇన్సాఫ్ సమితి గౌరవాధ్యక్షులు షేక్ కాలేషా మాట్లాడుతూ 1965లో ఇండో పాక్ యుద్ధంలో పాకిస్తాన్ సైనికులపై వీరోచితంగా పోరాడి అమరుడయ్యారన్నారు. యువత హమీద్ ధైర్య సాహసాలను పుణికి పుచ్చుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నాయకులు సీహెచ్. ప్రభాకర్ ,నియోజక వర్గ కార్యదర్శి జీ. శశి కుమార్, ఏఐటీయూసీ నాయకులు ఎంబేటి చంద్రయ్య, ఏఐవైఎఫ్‌చల్లా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా పని చేద్దాం : నెలవల విజయశ్రీ

విశాలాంధ్ర -సూళ్లూరుపేట : తిరుపతి జిల్లా సూళ్లూరుపేట లోని ఎంపీడీవో కార్యాలయం నందు సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి సూళ్లూరుపేట శాసనసభ్యురాలు డాక్టర్ నెల విజయశ్రీ పాల్గొన్నారు. ఎంపీపీ అల్లూరు అనిల్ రెడ్డి అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శాసన సభ్యురాలు నెల వల విజయ శ్రీ మాట్లాడుతూ సూళ్లూరుపేట అభివృద్ధికి అధికారులందరూ తోడ్పడాలని ఎక్కడైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు చెప్పిన విధంగా పార్టీలకు అతీతంగా పనిచేస్తేనే అభివృద్ధి జరుగుతుందని, సులూరుపేట నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలని అధికారులకు తెలిపారు. వచ్చే సర్వసభ్య సమావేశంలో ఇప్పుడు చెప్పిన సమస్యలు అన్నిటిని తీర్చేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రమీల రాణి, సులూరుపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పీఎం విశ్వకర్మ యోజన పథకం కింద

చేతి వృత్తిదారులు దరఖాస్తులు చేసుకోండి: ఎంపీడీవో

విశాలాంధ్ర - వి.కోట: సంప్రదాయ చేతి వృత్తుల వారి కోసం కేంద్ర ప్రభుత్వం ఇటీవలే పీఎం విశ్వకర్మ యోజన అందుబాటులోకి తెచ్చిందని ఆశక్తి గల చేతి వృత్తిదారుల వారు దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీవో మహమ్మద్ రఫీక్ తెలిపారు. ఈ పథకం 2023-24 నుంచి 2027-28 వరకు అయిదేళ్ల పాటు అమలులో ఉంటుంది. గురు- శిష్య వారసత్వ పరంపరను ప్రోత్సహించి, సంప్రదాయ పని ముట్లను, చేతులను ఉపయోగించి పని చేసే కళాకారుల కుటుంబ ఆధారిత వృత్తులను బలోపేతం చేయడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశం. చేతి పనుల వారు, కళాకారులు చేసే ఉత్పత్తుల నాణ్యతను పెంచడం, వారిని దేశీయ, అంతర్జాతీయ మార్కెట్ తో అనుసంధానించడం ఈ స్కీమ్ వెనుకున్న మరో ముఖ్య ఉద్దేశం. ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన ద్వారా కళాకారులు, చేనేత కార్మికులకు పీఎం విశ్వకర్మ సర్టిఫికెట్ తో పాటు గుర్తింపు కార్డును అందిస్తారని, కేవలం 5 శాతం వడ్డీ తో తొలి విడత కింద రూ.1 లక్ష వరకు, రెండో విడత కింద రూ. 2 లక్షల రుణం అందిస్తారని, ఇది ఇతర లోన్లతో పోలిస్తే చాలా తక్కువ వడ్డీ గల పథకం. దేశంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని కళాకారులు, చేతి వృత్తుల వారికి ఈ స్కీమ్ వర్తిస్తుందని, అందులో తొలుత ఈ సంప్రదాయ వృత్తులైన వడ్రంగి,స్వర్ణకారులు, కుమ్మరి, కమ్మరి, శిల్పులు, రాతి పని చేసే వారు, చెప్పులు తయారు చేసేవారు, తాపీ పని, బుట్టలు, చాపలు, చీపుర్లు, తాళ్లు అల్లేవారు, సంప్రదాయకంగా బొమ్మలు తయారు చేసేవారు, క్షురకులు, పూలదండలు చేసేవారు, లాండ్రీ , చేపల వలలు తయారు చేసేవారు, సుత్తి- పనిముట్లు తయారు చేసేవారు, తాళాలు తయారు చేసేవారికి ఈ పథకానికి అందరూ అర్హులు.ఈ పథకం లో బేసిక్, అడ్వాన్స్ స్థాయిలో ట్రైనీలకు శిక్షణా కార్యక్రమాలు ఉంటాయి. వీరికి రోజుకు రూ.500 చొప్పున ఆర్థిక సహాయం అందించడం జరుగుతుంది. వీరికి పనిముట్ల కొనుగోలు కోసం రూ.15,000 విలువ చేసే పనిముట్లు తో కూడిన కిట్ ను అందించడం జరుగుతుంది.చిత్తూరు జిల్లాలో వడ్రంగి, స్వర్ణ కారులు, కుమ్మరి, కమ్మరి, శిల్పులు, రాతి పని చేసే వారు, చెప్పు లు తయారు చేసేవారు, తాపీ పని, బుట్టలు, చాపలు, చీపుర్లు, తాళ్లు అల్లేవారు, సంప్రదాయకంగా బొమ్మలు తయారు చేసేవారు, క్షురకులు, పూలదండలు చేసేవారు, లాండ్రీ , చేపల వలలు తయారు చేసేవారు, సుత్తి- పనిముట్లు తయారు చేసేవారు, తాళా లు తయారు చేసేవారు మీ సేవ/ ఈ సేవ, గ్రామ/వార్డ్ సచివా లయం నందు రిజిస్ట్రేషన్ చేసుకోవలసిందిగా కోరుతున్నాం.

రాచపాళెంలో ఆర్యా వర్క్ పై శిక్షణ

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్ : పుత్తూరు మండలం లోని రాచపాళ్యంలోని రాస్ మహిళా సంఘాల సభ్యులకు ఆర్యా వర్క్ పై రాస్ జనశిక్షణ్ సంస్థాన్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ సుమారు మూడు మాసాలు ఉంటుందని,24 మంది మహిళలకు రాస్ ప్రధాన కార్యదర్శి మునిరత్నం,నాగరాజుల ఆదేశాల మేరకు ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని జన శిక్షణ సంస్థాన్ కో ఆర్డినేటర్ హరి తెలిపారు. అలాగే మహిళలు విరామం సమయంలో చేతి వృత్తులపై మక్కువ చూపాలన్నారు. రాచపాళ్యేం సామాజిక కార్యకర్త రత్న కుమారి ప్రతాప్ మాట్లాడుతూ రాస్ సంఘంలోని సభ్యులు ఆదర్శవంతంగా వున్నారన్నారు.స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాస్ అధికారులు రవి, ప్రకాష్,దుర్గ, రజని తదితరులు పాల్గొన్నారు.

వరద సహాయక చర్యల్లో పులివర్తి నాని

బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ

నష్టపోయిన వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రెండవ రోజు విజయవాడ తూర్పు నియోజకవర్గం 22వ డివిజన్ కృష్ణలంక నందు వరద ముంపు ప్రాంతాలలో స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు. ప్రజలకు అందిస్తున్న సహాయక చర్యల గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు. మెయిన్ రోడ్ లోనే కాకుండా సందు చివరి ఇంటి వరకు ప్రభుత్వం అందిస్తున్న నిత్యావసర సరుకులు పంపిణీ జరిగిందా లేదా సహాయక చర్యల గురించి అడిగి వివరంగా తెలుసుకున్నారు. బాధితులు తెలిపిన పలు సమస్యలను పుస్తకంలో వ్రాసుకొని అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. యువత వరద ముంపు ప్రాంతాలలో సహాయక చర్యలు అందించారు. వారిని పులివర్తి నాని ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించి పలు విషయాలను కూలంకుషంగా చర్చించారు. బాధితులకు తన చేతుల మీదుగా నిత్యవసర వస్తువులు సరుకులను పంపిణీ చేశారు.పులివర్తి నాని మాట్లాడుతూ అకాల వర్షం కారణంగా విజయవాడ నీట మునగడంతో స్వయంగా ముఖ్యమంత్రి రంగంలోకి దిగి సహాయక చర్యలు అందిస్తున్నారన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు బాధితులకు సహాయపడేందుకు ఒక్క పిలుపుతో కదలి వచ్చినట్లు తెలిపారు. చంద్రబాబు నాయుడు అతి తొందరలోనే వరద ముంపు ప్రాంతాలు యధా స్థితిలోకి వస్తాయని తెలిపినట్లు గుర్తు చేశారు. నివాస స్థలం నుంచి వరద నీరు బయటకు వెళ్లేందుకు మార్గాలను పరిశీలించినట్లు తెలిపారు. అధికారులతో సమావేశమై పలు సహాయక చర్యల గురించి చర్చించినట్లు అతి తొందరలోనే ముంపు ప్రాంతాలు సాధారణ స్థితికి వస్తాయని ఎమ్మెల్యే తెలిపారు.

నూతన సీఐని సన్మానించిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : పుత్తూరు పోలీస్ స్టేషన్ లో నూతనంగా సీఐగా బాధ్యతలు చేపట్టిన కె.వి సురేంద్ర నాయుడును పుత్తూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గాలి జీవరత్నం నాయుడు ఆధ్వర్యంలో పుత్తూరు పట్టణ తెలుగుదేశం శ్రేణులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. పుత్తూరు పట్టణంలో ప్రజల ప్రశాంతతను కాపాడటంలో, ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సర్కిల్-ఇన్స్పెక్టర్ తనదైన శైలి చూపిస్తారని తెలుగుదేశం శ్రేణులు ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ సన్మాన కార్యక్రమంలో పుత్తూరు పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధానకార్యదర్శి ఎన్.ఎన్.ధనపాల్, కౌన్సిలర్ కేశవాచ్చారి, మాజీ కౌన్సిలర్ ప్రసాద్ నాయుడు, ఐటీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జి.గోపీనాథ్, తెలుగుదేశం నాయకులు బి.ఆర్.మురళీకృష్ణ, నర్రా జయచంద్రా, విక్కీ రాయల్, ఈశ్వర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఆపాలి

- చిత్తూరులో ఏఐటీయూసీ, సిఐటియు, ఆధ్వర్యంలో రాస్తారోకో

విశాలాంధ్ర -చిత్తూరు : విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ ఆపకపోతే ప్రాణ త్యాగాలకు సిద్ధ మనీ ఏఐటియుసి, సిఐటియు నాయకులు హెచ్చరించారు.విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ చేయడాన్ని కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ, సిఐటియు ఆధ్వర్యంలో చిత్తూరు మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద, సిఐటియు, ఏఐటీయూసీ నాయకులు కాంజీవరం సురేంద్రన్ దాసరిచంద్ర, నాయకత్వంలో రాస్తారోకో, నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ .నాగరాజు సిఐటియు జిల్లా ఉపా అధ్యక్షులు వాడ .గంగరాజు లు మాట్లాడ ంతూ,9వేల కోట్ల పెట్టుబడికి 58 వేల కోట్ల డివిడెండ్ చెల్లించిన విశాఖ ఉక్కు పరిశ్రమను దొడ్డిదారిన ప్రైవేటీకరణ చేసేందుకు మోడీ ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని విమర్శించారు. ఇందులో భాగంగానే బ్లాస్ట్ ఫర్నేస్ రెండింటిని ఉద్దేశపూర్వకంగా మూసివేశరని, 75 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం నుండి 30 లక్షల టన్నులకు స్టీల్ ఉత్పత్తి పడిపోనుందని తెలిపారు. దీంతో అనివార్యంగా నష్టాల లోకి విశాఖఉక్కును నెట్టాలని బీజేపీ మోడీ ప్రభుత్వం భావిస్తోందని, టిడిపి, జనసేన, కూటమిపై, పార్లమెంట్ సభ్యులు బలంపై ఆధా రపడి నడుస్తున్న కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడిచేసి విశాఖఉక్కు ప్రేవేట ీకరణ ఆపడానికి కూటమి నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలన్నారు ప్రభుత్వమే సొంత ఘనులు విశాఖఉక్కుకు కేటాయించి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. 32 మంది ప్రాణత్యాగాలతో, 64 ఎంపీల రాజీనామాలతో, 32 వేల ఎకరాల రైతుల భూమిని సేకరించి నిర్మించుకున్న విశాఖ ఉక్కును వదులుకోవడానికి రాష్ట్రాల్లో ప్రజలు సిద్ధంగాలేరని, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీలో 45 వేల మంది కార్మికుల కుటుంబాలు బ్రతుకుతున్నార ని పరోక్షంగా మరో లక్ష మందికి ఉపాధి అవకాశం కల్పిస్తున్న వి శాఖ ఉక్కును ఫ్యాక్టరీని ప్రైవేటు పరం చేసి ఇబ్బందులకు గురి చేయడం దుర్మార్గమన్నారు అవసరమైతే మరో పోరాటానికి, ప్రా ణం తాగానికై సిద్ధం కావాలని కార్యకర్తలకు కార్మిక వర్గానికి పిలుపు నిచ్చారు. విభజన చట్టం ప్రకారం, కడప ఉక్కును ప్రారంభించి, వెన ంకబడిన రాయలసీమ, నిరుద్యోగులకు, ఉపాధి కల్పించాలని డిమాం డ్ చేశారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని నినాదించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు గిరిధర్ గుప్త, ఏఐటీ యూసీ నాయకులు కే .రమాదేవి , వి సి గోపీనాథ్ ,ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కే .మునిరత్నం నాయుడు ,ఏఐటీ యూసీ నాయకులు యస్. జయ కుమారి, పి.రఘు, కృష్ణ ,మురళి , సంతోష్ సిఐటియు నాయకులు ఆరోగ్యదాస్, చిట్టెమ్మ, మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి విజయ గౌరీ, నగర అధ్యక్షురాలు బి.కుమారి ,మహిళానాయకులుఏ .కవిత , వి.కోమల, తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు ఎమ్మెల్యే బొజ్జల రూ.75 లక్షలు విరాళం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : వరద బాధితులను ఆదుకునేందుకు తనవంతు సహాయంగా రూ.75 లక్షలు అందించి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి సేవా దృక్పథాన్ని తన దాతృత్వాన్ని చాటుకున్నారు. వరద సహాయక చర్యల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.75 లక్షల చెక్కును శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అందించారు. ఇటీవల కురిసిన వర్షాలకు విజయవాడ, చుట్టుపక్కల ప్రాంతాలు ముంపునకు గురయ్యారు. అనేక మంది నిరాశ్రయులయ్యారు. ముంపు ప్రాంత ప్రజలను ఆదుకునేందుకు మానవతా దృక్పథంతో తనవంతుగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి రూ.75 లక్షల రూపాయలను అందించి ప్రజా సేవ పట్ల తనకున్న ఆకాంక్షను తెలియజేశారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని అభినందించారు.

అన్యాక్రాంతమైన ఆలయ భూములను గుర్తించండి

ఆలయాల అభివృద్ధిపై దృష్టి సారించండి : ఎండోమెంట్ అధికారుల సమావేశంలో ఎమ్మెల్యే అమర్

విశాలాంధ్ర - పలమనేరు: పలమనేరు నియోజక వర్గంలో దేవాదాయ శాఖ ఆధీనంలో గల ఆలయాలకు సంబం ధించి అన్యా క్రాంతమైన భూములను వెంటనే గుర్తించి కాపాడాలని ఎండోమె ంట్ అధికారులకు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి సూచించారు. పలమ నేరు పట్టణంలోని తన కార్యాలయంలో మంగళవారం గ్రూప్ టెంపుల్స్ ఈవో కమలాకర్ తో పాటు వారి సిబ్బందితో ఆయన సమావేశం అయ్యారు. పలమనేరులోని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ భూములు అన్యాక్రాంతమైనట్లు తన దృష్టికి ఫిర్యాదులు అందాయన్నారు. కాబట్టి వెంటనే ఆలయ భూములను గుర్తించి కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఎక్కడెక్కడ ఆలయాలకు సంబంధించిన భూములు ఉన్నాయో ఈ సందర్భంగా ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఆలయ ఆస్తుల ద్వారా చేకూరుతున్న ఆదా యాల తో భక్తులకు మెరుగైన సౌకర్యాలతో పాటు ఆలయాల అభివృద్ధికి అధికారులు కృషి చేయాలన్నారు. అదేవిధంగా స్థానిక శివాల యంలో రూ. 1.20 కోట్లతో అభివృద్ధి చేయనున్న గాలిగో పురం, కోనేరు తదితర పనులకు సంబంధించిన నమూనాలను ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఆలయ సిబ్బంది భాస్కర్ రెడ్డి తో పాటు కాంట్రాక్టర్ శ్రీధర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్సీ డా.కంచర్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో...

సీఎంఆర్ఎఫ్‌కు రూ.కోటిన్నర విరాళం

విశాలాంధ్ర - కుప్పం : ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాల మేనేజ్మెంట్ అసోసియేషన్ తరపున సీఎంఆర్ఎఫ్ కు రూ. 1.5 కోట్లు చెక్కును ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాల మేనేజ్మెంట్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు, ఎమ్మెల్సీ డా. కంచర్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో , అసోసియేషన్ అధ్యక్షుడు వాసిరెడ్డి విద్యాసాగర్ చేతుల మీదుగా రూ. 1.5 కోట్ల చెక్కును రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి అందజే శారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ... రాష్ట్రంలో ఎన్నడు లేని విధంగా భారీ వర్షాలకు విజయవాడ పరిసర ప్రాంతాలు నీట మునిగా యని, అది చూసి చలించిపోయామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాల అసోసియేషన్ వారి తరపున సీఎంఆర్ఎఫ్ కు నిధులు ఇవ్వడం జరిగిం దన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన పిలుపుమేరకు వరద బాధితులను ఆదుకునేందుకు సీఎంఆర్ఎఫ్ కు నిధులు ఇచ్చినట్లు తెలిపారు. వరదల వల్ల నష్టపోయిన బాధితులకు సహాయం అందించడంలో ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలు ఇప్పటికే ముందున్నాయని, వరద బాధితులకు ఆహారం, మంచి నీళ్ల బాటిల్స్, బిస్కెట్ ప్యాకెట్లు, మందులు తదితర వాటిని ఆయా ప్రాంతాల అధికారుల ద్వారా పంపించడం జరిగిందన్నారు. కార్యక్ర మంలో అసోసియేషన్ కార్యదర్శి పి. మధుసూదన్ రెడ్డి, కోశాధికారి గ్రంధి సత్యనా రాయణ, అమృతసాయి రామ్మోహన్ రావు, ఎన్.ఆర్.ఐ వెంకట్రావు, లింగయ్యస్ గడ్డి రాజలింగ్ , సుబ్బారావు, తిరుమల రావుల సత్యనారాయణ, స్వర్ణంధ్ర కే.వి.వి సత్య నారాయణ తదితరులు ఉన్నారు.

నారా లోకేష్‌ను కలసిన బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాష్ట్ర మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్ ను మంగళవారం

విజయవాడలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కలిశారు. విజయవాడను వరదలు ముంచెత్తిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇక్కడ వరద సహాయక చర్యలు ముమ్మరంగా సాగు తున్నాయి. ఈ సహాయక చర్యలు పర్య వేక్షిం చడానికి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డిని 64వ వార్డు ఇన్ ఛార్జిగా తెలుగుదేశం ప్రభు త్వం నియమించింది. 64వ వార్డులో సహాయక చర్యలు పర్యవేక్షణకు వెళ్లిన బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అక్కడ మర్యాద పూర్వకంగా నారా లోకేష్ ను కలిశారు. వరద సహా యక చర్యలపై ఆయనతో చర్చించారు. ఆయన నుంచి తగిన సూచనలు తీసుకున్నారు.

వరద సాయక చర్యలో చంద్రబాబు పనితీరు స్ఫూర్తిదాయకం

- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

విశాలాంధ్ర -చిత్తూరు : వరద సహాయక సహాయక చర్యల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనితీరు స్ఫూర్తిదాయకమని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ఒక ప్రకటనలో కొనియాడారు.ఆపదలో ఉన్న విజయవాడ వరదబాదితులకు ఆపన్నహస్తాన్ని అందించి. సమర్థవంతమైన నాయకత్వానికి నిలువుటద్దంగా నిలవడంతో పాటు.. మానవ సేవే మాధవ సేవకు ప్రతిరూపంగా సీఎం నిలిచారని పేర్కొన్నారు .ఢిల్లీలో ఉన్న చిత్తూరు ఎంపీ ఇటీవల కాలంలో ఆంధ్రప్రదేశ్ ను వరదలు అతాలాకుతలం చేసాయని ఆవేదన వ్యక్తం చేశారు.తాజాగా ఉత్తరాంధ్రను కూడా కోలుకోలేని విధంగా దెబ్బతీసాయన్నారు. ఈనేపథ్యంలో ఈ విపత్తుల నుంచి ప్రజలను రక్షించడానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో మంత్రులు,ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు. చిత్తశుద్ధితో పనిచేయడం అభినందనీయమని తెలిపారు. తమ అధినేత చంద్రబాబు ఇచ్చిన పిలుపు స్పందించి,తాను కూడా ఉడతాభక్తిగా. బెజవాడ బాధితులకు అండగా ఉంటానని, మానవత దృక్పథంతో వరదల కారణంగా సర్వం కోల్పోయిన బాధితులకు రాష్ట్ర ప్రజలు కూడా సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.